ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం జూలై 31, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 316 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### సునామీ హెచ్చరికలతో

## భారత్ అప్రమత్తం

- అమెరికా తీర ప్రాంత ప్రజలకు హెచ్చరికలు
- స్థానిక అధికారుల సూచనలు పాటించాలని ఆదేశం
- ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్న ట్రంప్



**న్యూయార్క్, (నినాదం):** రష్యాలో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించడంతో రష్యా, జపాన్‌తో పాటు ఉత్తర పసిఫిక్‌లోని పలు తీర ప్రాంతాలను సునామీ తాకింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని భారత కాన్సులేట్ జనరల్ అప్రమత్తమైంది. ప్రజలంతా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సునామీ ముప్పును శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. కాలిఫోర్నియా, హవాయితో పాటు అమెరికా పశ్చిమ తీర రాష్ట్రాల్లో నివసిస్తున్న భారత పౌరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అమెరికా అధికారులు జారీ చేసే అలర్ట్‌లను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పాటించాలి. ▸▸వివరాలు 2లో

## ట్రంప్ సుంకాల దాడి

భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

వివరాలు 7లో..

## ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

### మొత్తం 70 గేట్లను ఎత్తిన అధికారులు


వివరాలు 2లో..

**విజయవాడ, (నినాదం):** కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో..



### రష్యాలో భారీ

# భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
- సునామీ, అత్యవసర హెచ్చరికలు జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

2లో..

మాస్కో: రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంప నాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు.



### నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై

## సుప్రీం ఆగ్రహం

తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న


2

**న్యూఢిల్లీ, (నినాదం):** నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు

### సింధు జలాల నిలిపివేత

## యదాతథం

పాక్ ఉగ్రవాదాన్ని వదిలే వరకు అమలు చేస్తాం

రాజ్యసభలో కేంద్రమంత్రి జైశంకర్ స్పష్టీకరణ


2



### ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో

# అపార వనరులు

వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు

పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి

వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని... వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మండాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ-అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ,

## ముగిసిన చంద్రబాబు సింగపూర్ పర్యటన

- నాలుగు రోజులపాటు పెట్టుబడులే లక్ష్యంగా చర్చలు
- పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు
- పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం

2



### అర్ధరాత్రి తలుపులు

# తట్టి నోటీసులు

## బ్రిటిషర్లకు..మీకు తేడా లేదు...

## వారికి పట్టిన గతే మీకూ పడుతుంది

- జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు
- లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు
- వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు
- వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు



2

### పోలవరం నిర్వాసితుల

## పరిస్థితి దారుణం

ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు

వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు


6

ఉమ్మడి ఏపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మిగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్




**హైదరాబాద్, (నినాదం):** బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానిస్తోం ది. నిందితులుగా ఉన్న పలు వురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్ బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. ▸▸వివరాలు 2లో

### నిస్సార్ శాటిలైట్ ప్రయోగం

## విజయవంతం

నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం



**శ్రీహరికోట, (నినాదం):** ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన 'నిస్సార్' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్ఎల్‌వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు ▸▸వివరాలు 2లో

## గత యూపిఏ హయాంలో పాక్‌పై చర్యలేవీ

మోడీ మాత్రం దాడి చేసి భారత్ సత్తా చాటారు - రాజ్యసభ చర్చలో కేంద్రమంత్రి నడ్డా



**న్యూఢిల్లీ, (నినాదం):** ముంబై పేలుళ్ల ఘటనను ఆర్ఎస్ఎస్‌తో కాంగ్రెస్ ముడిపెట్టడంపై కేంద్రమంత్రి నడ్డా మండిపడ్డారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, ఆయన సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఢల్లీ, వారణాసి, ముంబై ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇది అప్పటి ప్రభుత్వ అచేతనత్వాన్ని చాటుతుందని అన్నారు. కానీ ఇటీవల ఆపరేషన్ సిందూర్‌తో కేవలం 22 నిమిషాల్లోనే పాక్‌పై ప్రతీకారం తీర్చుకుందని, ఇది ఆన్ రికార్డ్ అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్ ▸▸వివరాలు 2లో

## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

## హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు



**హైదరాబాద్, (నినాదం):** గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో ▸▸వివరాలు 2లో

## శ్రీవాణి టిక్కెట్ల దర్శనంలో మార్పులు

ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రం దర్శనం




**తిరుమల, (నినాదం):** శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తితిదే స్వల్ప మార్పులు చేసింది. ఇక టిక్కెట్ పొందిన రోజే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేసింది. ఉదయం టిక్కెట్ పొందితే సాయంత్రానికి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంది. ▸▸వివరాలు 2లో

## ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత

12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్





**హైదరాబాద్, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణా లు బయటపడుతున్నాయి. నింది తుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు ▸▸వివరాలు 2లో

## సునామీ హెచ్చరికలతో భారత్ అప్రమత్తం

సునామీ హెచ్చరికలు జారీ అయితే.. వెంటనే ఎత్తైన ప్రాంతాలకు తరలి వెళ్లండి. తీర ప్రాంతాలకు దూరంగా ఉండండి. అత్యవసర పరిస్థితికి సిద్ధంగా ఉండండి. మీ ఎలక్ట్రానిక్ పరికరాలకు ఛార్జింగ్ ఉండేలా చూసుకోండి. సాయం కోసం ఎమర్జెన్సీ నంబర్లను సంప్రదించండని కాన్సులేట్ జనరల్ 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. మరోవైపు, తాజా పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. పసిఫిక్ మహా సముద్రంలో భారీ భూకంపం కారణంగా హవాయి ప్రాంతానికి సునామీ అలర్ట్ జారీ అయ్యింది. అమెరికాలోని పసిఫిక్ తీర ప్రాంతాలకూ ముప్పు పొంచి ఉంది. ప్రజలంతా ధైర్యంగా ఉండండి. సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లండి. అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు పాటించండని అధ్యక్షుడు సూచించారు. రష్యా తీర ప్రాంతమైన పెట్రోపావ్లోవ్స్క్-కామ్చాట్స్కీ లో బుధవారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 8.8గా నమోదైంది. దీంతో రష్యాలోని కురిల్ దీవులు, జపాన్ దీవులను సునామీ తాకింది. రాకాసి అలలు భారీగా ఎగసిపడుతున్నాయి. భూకంపం కారణంగా అనేక భవనాలు కొన్ని నిమిషాల పాటు– కదిలాయి. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మరోవైపు, సునామీ నేపథ్యంలో ఇప్పటికే పలు తీర ప్రాంతాలను వరద ముంచెత్తినట్లు– తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు.. అందులో 15 గేట్లను 2 అడుగుల మేర, మిగతా 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి నీరు వదులుతున్నారు.. బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులకు చేరగా.. ప్రమత్తమైన అధికారులు.. బ్యారేజీ కెపాసిటీ - 3.07 టీఎంసీలు దాటకుండా జాగ్రత్త పడుతున్నారు.. సముద్రంలోకి 60,875 క్యూసెక్కుల నీరు వెళ్తుండగా.. కృష్ణా తూర్పు కాలువకు 10,207 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ కాలువకు 5527 క్యూసెక్కుల నీరు.. గుంటూరు ఛానెల్ కు 200 క్యూసెక్కుల నీరు.. ఇలా మొత్తం ఇన్ ఎ□'లో, జెట్ ఎ□'లో 72,909 క్యూసెక్కులుగా ఉంది.. అంటే.. రూపంలో వస్తున్న నీటిని మొత్తం.. అదే తరహాలో బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

### నోట్ల కట్టల కేసులో

## జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు–ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

## సింధు జలాల నిలిపివేత యదాతథం

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్తాన్‌కు సింధూజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపి వేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు–గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్క్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనప నేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

## శ్రీవాణి టిక్కెట్ల దర్శనంలో మార్పులు

ప్రస్తుతం శ్రీవాణి టికెట్‌పై దర్శనానికి మూడు రోజులు పడుతోంది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి తితిదే వీలు కల్పించనుంది. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఉదయం ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి టికెట్ పొందిన భక్తులు.. అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు వైకుంఠం క్యూకాంప్లెక్స్–1 వద్ద రిపోర్టు చేయాల్సి ఉంటు–ంది. నవంబర్ 1వ తేదీ నుంచి తితిదే దీన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. శ్రీవాణి టికెట్ల జారీలో ఎలాంటి మార్పు లేదని తితిదే అధికారులు స్పష్టం చేశారు. యథావిధిగా తిరుమలలో ఉదయం 10గంటల నుంచి మొదటి వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యతగా 800 టికెట్లు–, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్‌లో శ్రీవాణి టికెట్లు– పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకు దర్శనం కల్పిస్తామని తితిదే అధికారులు తెలిపారు.

## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం కోసం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది. ఈ నైసార్ ఉపగ్రహం అత్యంత శక్తివంతమైన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్లలో ఒకటిగా నిలిచింది. దాదాపు 2392 కిలోల బరువు గల ఈ జీఎస్ఎల్‌వీ బయలుదేరిన 18:59 నిమిషాలకు భూమి నుంచి 747 కిలోమీటర్ల ఎత్తులో విడిపోనుంది.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

తిరుపతి వంటి నగరాల్లో ఐటీ– పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు–కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్–బెంగళూరు–అమరావతి–చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ– పార్కుల్లో 30–35 శాతం ఐటీ– పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు–బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ– కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు– వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ–, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ–, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు– చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు–బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు–బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్–□ాఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు– చేయబోతున్న డ్రోన్ సిటీ–, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండిరగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు–బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న –టె–మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు– వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు–దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ–జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ముగిసిన చంద్రబాబు సింగపూర్ పర్యటన...**

పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహ ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు– అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ–, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ–సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు– అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14–15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు–బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు–బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు– సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ–, ఏఐ, ఫినటెక్, మారి–టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు– సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు–వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు– సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగు వారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రా(ని)కి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# అర్థరాత్రి తలుపులు తట్టి నోటీసులు

అమరావతి: అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు–కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ–సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ–సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ–సులు ఇస్తున్నారు. బ్రిటీ–ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టుకోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు–ంబంతో పాటు– ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు–కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు.

అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు– అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు– 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు–. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు– వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా. మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు– పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ–సులు ఇచ్చారు. మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు– ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు– రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు– ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు–చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు– సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్లు– ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు– రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు– ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.



# రష్యాలో భారీ భూకంపం

ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడిరచింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్– కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు– వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు– జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో–కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు– వెల్లడిరచింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు–లు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు– కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

### గత యూపిఎ హయాంలో

# పాక్‌పై చర్యలేవీ

ద్వారా పీఎం మోదీ ఇచ్చిన గట్టి స్పందన ఇంతవరకూ చరిత్రలోనే లేదని అన్నారు. ఆపరేషన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రెండోరోజైన బుధవారంనాడు రాజ్యసభలో కొనసాగిన చర్చలో నడ్డా మాట్లాడారు. అక్సాయ్ చిన్‌పై పార్లమెంటులో అప్పటి ప్రధాని నెహ్రూ చేసిన వ్యాఖ్యలను కూడా నడ్డా తప్పుపట్టారు. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌ను విడగొట్టిన ఇందిరాగాంధీకి మనం కృతజ్ఞతలు చెబుతున్నామని, కానీ సిమ్లా ఎగ్రిమెంట్‌తో 15,000 చదరపు కిలోమీటర్ల భూమిని పాక్‌కు కట్టబెట్టారని విమర్శించారు. అసలు విషయం ఇలా ఉంటే పాకిస్థాన్‌కు కేంద్రం లొంగిపోయిందంటూ తమను విమర్శించడం విడ్డూరమన్నారు. సాయుధ బలగాలకు రాజకీయ నాయకత్వం దిశానిర్దేశర చేయడం ఎంతో ముఖ్యమని నడ్డా పేర్కొన్నారు. 2005 ఢల్లీ వరుస బాంబు పేలుళ్లు, 2006 వారణాసి ఉగ్రదాడి, 2006 ముంబై లోకల్ రైళ్లలో బాంబు పేలుళ్లు జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇండియా–పాకిస్థాన్ మధ్య టెర్రర్ ట్రేడ్–టూరిజం కొనసాగాయని తప్పుపట్టారు. ఉరీ సర్జికల్ దాడులపై మాట్లాడుతూ, ఉరీ దాడులకు పాల్పడ్డ వారిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని ప్రధాని ప్రకటించడం, కేవలం మూడు రోజుల్లో సర్జికల్ దాడులు విజయవంతంగా నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. 1947 తర్వాత పాక్‌కు ఇంత గట్టి సమాధానం ఇవ్వడం ఇదే ప్రథమమని చెప్పారు. ఇది మారుతున్న ఇండియా అని, రాజకీయ దృఢ సంకల్పం ఎవరికి ఉందో, ఏమి జరిగింతోందో అంతా చూస్తూనే ఉన్నారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాక్ వైఖరిని ఎండగడుతూ ప్రపంచ దేశాల్లో పర్యటించిన అఖిల పక్ష పార్టీలను ఆయన అభినందించారు.

## ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

పట్టుబడిరది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పె–□`టటె–లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు– సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు– తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం.హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు– అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు– సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం**





**మెట్‌పల్లి, జూలై30(నినాదం):** వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం, పారదర్శక, వేగవంతమైన సేవలు కొనసాగించడం విద్యుత్ సంస్థ అత్యంత ప్రాధాన్యత నుందని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం పేర్కొన్నారు. మెట్ల చిట్టాపూర్ సబ్‌స్టేషన్ లో రూ.85 లక్షల తో ఏర్పాటు చేసిన అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ అన్ని సబ్‌స్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కెవి అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతి కూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సర్ఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతులు మోటార్ పంపుసెట్లకు కెపాసిటర్ లు బిగించుకొని ఓవర్ లోడ్, లో ఓల్టేజ్ సమస్య అధిగమించవచ్చని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని, అందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. వినాయక విగ్రహాల శోభాయాత్ర మార్గం లో అధికారులు ముందస్తుగా సర్వే నిర్వహించి ఎత్తు తక్కువగా ఉన్న లైన్ లను గుర్తించి కొత్త స్తంభాలు అమర్చి, ప్రమాదాలు నివారించాలని సూచించారు. మెట్ల చిట్టాపూర్ లో వనమహోత్సవం సందర్భంగా సబ్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఇ సుదర్శనం ఆధ్వర్యంలో సుమారు 25 మొక్కలు నాటారు. మిగతా అన్ని సబ్‌స్టేషన్ లలో కలిసి 45 చొప్పున మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు మాత్రమే తొలగించాలని, కాని చెట్టుకు నష్టం కలిగించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి డిఇ మధుసూదన్, డీఈ ఎమ్మార్టీ గోపికృష్ణ, డీఈ టెక్నికల్ గంగారాం, ఏడీఈ లు మనోహర్, రాజు, ఏఈ లు అజయ్, రహీం, ప్రజా ప్రతినిధులు శేఖర్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, (గ్రామ కార్యదర్శి దివ్య, విద్యుత్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు
# 11కేవీ నూతన బ్రేకర్లు ప్రారంభం

**జగిత్యాల ఎస్ఇ బొంకూరి సుదర్శనం**



**మేడిపల్లి, జూలై30(నినాదం):** రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు11కేవి నూతన బ్రేకర్లు ప్రారంభించినట్లు జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు. బుధవారం జిల్లాలోని మన్నెగూడెం సెక్షన్ పరిధిలో వెంకట్రావుపేట, ఒడ్యాడ్ సబ్ స్టేషన్లలో రూ.15 లక్షల విలువైన రెండు నూతన అదనపు 11కేవీ బ్రేకర్లను ఎస్ఇ ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులలో భాగంగా గత కొంత కాలంగా ఒకే బ్రేకర్ పై రెండు 11కేవి ఫీడర్లు ఉండడం వల్ల విద్యుత్ అంతరాయం ఎక్కువ ఉండేది ప్రస్తుతం ఆ సమస్యని ఒక ఫీడర్ కి ఒక బ్రేకర్ ప్రతిపాదించి రెండు నూతన బ్రేకర్లు ఛార్జ్ చేసి విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేసిన అధికారులకు రెండు గ్రామాల వినియోగదా రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం రెండు సబ్ స్టేషన్లలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పలు పండ్లు, పూల మొక్కలు నాటి బీమారంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో డిఈ లు గంగారాం , మధుసూదన్ , గోపి కృష్ణ , ఏడిఈ లు రఘుపతి , రాజు , ఏఈ అశోక్ , సబ్ ఇ ంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్, గుత్తెదారు మనోజ్, మన్నెగూడెం విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి

**ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి**
**ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి**
**అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి**
**తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై30(నినాదం):** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజ ల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుప త్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వ హింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుప త్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమ ర్పించాలని కలెక్టర్ అన్నారు. అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయా లని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరిక రం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా విని యోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక, సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకో వాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు. మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృ కృతంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థ వంతంగా వినియోగించుకొని మంచి ఫలి తాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహె చ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిసిన న్యాయవాది సింగారం ఓం ప్రకాష్

**సలహాలు సూచనలతో స్థానిక నేతల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తాం : న్యాయవాది**



**జిన్నారం జూలై 30 (నినాదం) :** మాజీ మంత్రి హరీష్ రావు ను పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన ఉద్యమ కారుడు,న్యాయవాది ఓం ప్రకాశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హరీష్ రావు ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలసి పాల్గొన్న ఘటనలు, ఉద్యమ రోజులను గుర్తు చేశారు. ఆప్యాయంగా పలకరించిన హరీష్ రావు పటాన్ చెరు నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాధన కోసం పోరాడినట్లే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరి కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఓం ప్రకాష్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సలహాలు సూచనలతోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సహకారంతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలలో చైతన్యం కలిగిస్తానన్నారు.


## Mahaveer Infoway Ltd — మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్

CIN: L65910TG1991PLC012704

నమోదిత చిరునామా: కంపెనీ యొక్క నమోదిత కార్యాలయము 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్‌ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500016.
టెలి: 91-40-66134054, Fax: 91-40-66134055, Email: cs@mahaveerinfoway.com, Website: www.mahaveerinfoway.com

**30 జూన్, 2025 నాటితో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం**

(రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2025 ఆడిట్‌కానివి | ఆరునెలల ముగింపు 30.06.2024 ఆడిట్‌కానివి | గత సంవత్సరపు ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినవి |
|---|---|---|---|---|
| 1 | నిర్వహణల నుండి మొత్తము ఆదాయము (నికర) | 75.412 | 82.610 | 301.223 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం (పన్ను, మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | 10.054 | 1.747 | 17.630 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | 10.054 | 1.747 | 17.630 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం పన్ను తర్వాత (మినహాయించబడిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 10.054 | 1.747 | 7.996 |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) కలిగివుంటాయి మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత)) | 10.054 | 1.747 | 7.996 |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 550.900 | 550.900 | 550.900 |
| 7 | గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రిజర్వులు (రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) | -147.744 | -155.740 | -147.744 |
| 8 | ఒక షేరుకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) | | | |
| | (ఎ) బేసిక్: | 0.183 | 0.030 | 0.145 |
| | (బి) డైల్యూటెడ్: | 0.000 | 0.000 | 0.000 |

**గమనికలు:**

ఎ) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29 జులై, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బి) పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా యొక్క సారాంశంను సెబి (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన 31.06.2025 నాటి స్వతంత్ర ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా www.bseindia.com మరియు https://mahaveerinfoway.com వద్ద కూడా లభ్యమగును.

మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్ కొరకు
సం/-
శ్రీ అశోక్ కుమార్ జైన్,
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00043840)

ప్రదేశము: హైదరాబాద్
తేది: 29.07.2025



**IN THE COURT OF THE HON BLE VIII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**

O.S.NO. 2583 OF 2025

**Between:**
1) Thouta Durga Bhavani W/o Late Thouta Amarnath, aged 48 Yrs, Occa Household, R/O H.No. 18-1-337/C/14, Saibaba Nagar, Opp. Saibaba Temple, Uppuguda, Hyd.

2)Thouta Vijay Vatsava Se Late Thouta Amarnath, age 26 Yrs, Occ: Student, R/OH.No.18-1-337/c/14, Saibaba Nagar, Uppuguda, Hyd. Opp. Saibaba temple,
...**Plaintiffs.**

**AND**

1. The Tahsildar,Bandlaguda Mandal, Hyderabad- and Others.
...**Defendants**

**TO**
All Concerned.

Take notice that O.S.NO.2583/2025 is filed by the plaintiffs for Declaration of Legal Heirs of Late Sri Thouta Amarnath, who died on 26-8-1999 the said suit stand posted to 14-8-2025 for your appearance. Hence, you are hereby summoned to appear before the Hon'ble VIII Junior Civil Judge, City Civil Court, Hyderabad, either in person or through an Advocate on 14-8-2025 at 10.30 a.m. to raise any objection if any, failing to appear on the said date by you, the matter shall be decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**C.HARI PRIYA**
**(TS/1881/2010) Advocate**
0/o at Flat No.309, Pushpanjali Complex, Opp. Osmania Medical College, Koti, Hyderabad-TS.
Cell: 8897579667.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGERANGA REDDY DISTRICT AT HAYATHNAGAR**

O.S.NO. 577 OF 2025

**Between:**
Smt. Somu Pavani & Others
...**Plaintiffs**

**AND**

1.The Tahsildar, Abdullapurmet Revenue Mandal, At Abdullapurmet Ranga Reddy District
2. All Concerned
...**Defendants**

**NOTICE**

That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Somu Venkatesh s/o Late Somu Narsimha, who died intestate on 12-07-2020 in his house due to ill health by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and another and the said suit is posted on 12-08-2025 for objections. If any person or persons is/are having any objections he/she/ they may appear before the Hon'ble Junior Civil Judge, City Civil Court at Hyderabad on 12-08-2025 at 10:30 A.M. either in person or through an Advocate, falling which the matter will be decided as per law in your absence.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of Open land bearing Plot No.66, admeasuring an area of 200 sq. yards or 167.23 sq. meters, in Sy Noos 459,460 and 461, situated at Taramathipet village, Abdullapurmet (Previou sly Hayathnagar) Mandal, under Taramathipet Grampanchayath, Ranga Reddy District and bounded by:
N: 30' wide Road,S: Plot No.71,
E: Plot No.65, W: Plot No.67

**(BY ORDER OF THE COURT)**
**(G. MAHATHMA)**
Advocate,
Hayathnagar, Ranga Reddy District
COUNSEL FOR THE PLAINTIFFS
Phone No.9000139467



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U65923K12010PIC039179
యూనిట్ నెం. 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది అలావుండగా, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత బకాయి మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదువబడు సదరు *(యాక్ట్) యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు వాస్తవ స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ నోటీసు జారీచేయడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ సంబంధిత ఆస్తుల ఒక్కొక్కటి కొరకు దిగువ తెలిపిన విధముగా మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కి లోబడి యుండునని ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబర్ | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తుల వివరణ | డిమాండ్ నోటీస్ పంపిన తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | జిల్లెల స్వప్న జిల్లెల సురేందర్, అనిల్ కుమార్ మంథాని/ /NLAP0111016232/ తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ | తెలంగాణ, పిన్-505503, పి.ఓ కాటారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, దామెరకుంట గ్రామం మరియు జిపి, వార్డు నెం. 6, హౌస్ నెం. 6-90, 198.0 చ.అ.ల బిల్టప్ ఏరియాలో 242 చ.గ.ల విస్తీర్ణము (ఎసిసి షీట్ రూఫ్) గల స్థలం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పిడబ్ల్యూడి మెయిన్ రోడ్ (దామెరకుంట నుండి అన్నారం), పడమర: జిల్లెల కొండమ్మ యొక్క గృహము, దక్షిణం: జిల్లెల రాజమల్లు యొక్క గృహము, ఉత్తరం: జిల్లెల దుర్గయ్య యొక్క గృహము. | 09-05-2025 & Rs.361989/- | 29-07-2025 |

తేది: 31.07.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం 4 — **స్వాధీనత ప్రకటన** — (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12ఈ) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి సంక్రమిచంఇన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు HHFL వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ బుచ్చయ్య ఆకుల ..రుణగ్రహీత 2. శ్రీమతి భాగ్యలక్ష్మి ఆకుల ..సహ-రుణగ్రహీత ఇం.నెం. 55-4-411, నారాయణ నగర్, ఎర్రగట్టు గుట్ట, భీమారం, హసన్‌పర్తి, అర్బన్ వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506105 మరియు శ్రీ బుచ్చయ్య అకుల, శ్రీమతి భాగ్యలక్ష్మి అకుల ఇం.నెం. 147, ప్లాట్ నెం. సి 5/2, ఇం.నెం. 55-4-411 (క్రొత్తది) జి.పి. ఇం.నెం. 4-317/1(పాతది), నారాయణ నగర్ ఎరగట్టుగుట్ట, భీమారం, హసన్‌పర్తి, భీమారం, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం - 50691 ఖాతా నెం. AP/WGL/WRNG/A000000370 | 25.04.2025 రూ.37,69,324/- (రూపాయలు ముప్పై ఏడు లక్షలు అరవై తొమ్మిది వేల మూడు వందల ఇరవై నాలుగు మాత్రమే) | 29-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:- రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు సబ్ -రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) పరిధిలోని వరంగల్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 147లోని 300.00 చ.గ.లు లేదా 250.83 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. సి 5/2లోని ఇం.నెం. 55-4-411, (పాత జి.పి.ఇం.నెం. 4-317/1) గల ఖాళీ ప్రదేశముతో గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇ.మధుసూధన్ యొక్క ప్లాట్ నం. సి 5/1, పశ్చిమం: 20'-0" వెడల్పు రోడ్, ఉత్తరం: 35'-0" వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నం. సి 4 | | |
| 2 | 1. శ్రీ వొల్లెపు కనకయ్య ..రుణగ్రహీత ఇం.నెం:-15-81, ముస్తాబాద్, సిరిసిల్లా తెలంగాణ, రూరల్, సిరిసిల్లా, తెలంగాణ, భారతదేశం - 505404. 2. శ్రీమతి వొల్లెపు లక్ష్మి ..సహ-రుణగ్రహీత ఇం.నెం:-15-81, ముస్తాబాద్, సిరిసిల్ల, తెలంగాణ రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, భారతదేశం - 505404. మరియు శ్రీ వోల్లెపు కనకాయ, శ్రీమతి వోల్లెపు లక్ష్మి, గ్రామ పంచాయతీ నెం:-19-34, ఇందిరమ్మ కాలనీ, ముస్తాబాద్, రాజన్న సిరిసిల్ల, తెలంగాణ రూరల్, సిరిసిల్ల, భారతదేశం - 505404. రుణ ఖాతా నంబర్లు AP/WGL/SDPH/A000000205 | 25.04.2025 రూ.9,37,637/- (రూపాయలు తొమ్మిది లక్షలు ముప్పై ఏడు వేల ఆరు వందల ముప్పై ఏడు మాత్రమే) | 26-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ:- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిరిసిల్ల & జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం కరీంనగర్, ముస్తాబాద గ్రామ పంచాయతీ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, ముస్తాబాద్ గ్రామం, ఇందిరమ్మ కాలనీ వద్ద ఉన్న గ్రామకంతం నెం. సర్వే నెం.లోని 101.16 చ.మీ.లకు సమానమైన 120.99 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం ఏరియా (ప్లింత్: 648.08 చ.అ.లు), ఖాళీ ప్రదేశముతో గ్రామ పంచాయతీ నెం. 19-34 గల ఆర్.సి.సి. భవనము. సరిహద్దులు: ఉత్తరం: వొల్లెపు యెల్లవ్వ ఇల్లు. దక్షిణం: వొల్లెపు రజిత ఇల్లు. తూర్పు: వొల్లెపు కనుకవ్వ ఇల్లు. పశ్చిమం: 18' వెడల్పు జి.పి. సి.సి. రోడ్డు. | | |

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 31.07.2025 — (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పొరూర్, చెన్నై-600116, టిఎన్.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద. ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట ఎస్ఎంహెచ్ఎఫ్‌సిగా రిఫర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు సందర్భాన్ని బట్టి ఆస్తి హోల్డర్‌ల పేరు: | సెక్యూర్డ్ ఆస్తులు/ తనఖా పెట్టిన ఆస్తి వివరణ : | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | రుణఖాతా నెం.606107510531671 1. కర్ల నరేష్ కుమార్ 2. యెల్లబోయిన మమత 3. కర్ల ఆంజనేయులు 4. హనుమాన్ కమ్యూనికేషన్స్ చిరునామా : తండ్రి కర్ల ఆంజనేయులు, ఇం.నెం.8-106, వాసవి నగర్, గజ్వేల్ మండలం మెదక్, మసీదు దగ్గర, మెదక్, తెలంగాణ- 502278. మరియు ఎస్.నెం.256, ఎయిర్‌టెల్ టవర్ దగ్గర, గజ్వేల్ టౌన్ & మున్సిపాలిటీ, సిద్దిపేట జిల్లా -502278. | సిద్ధిపేట జిల్లా, గజ్వేల్ టౌన్ మరియు మున్సిపాలిటీ ఎయిర్‌టెల్ టవర్ దగ్గర ఉన్న సర్వే నెం.256లో 99.4 చ.గ.ల విస్తీర్ణం గల భూమిలో ప్లాట్ నెం.22 (భాగము)పై గల ఇం.నెం.8-106 కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు : ఉత్తరం : 18' వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.22, తూర్పు : పాల శంకయ్య భూమి, పడమర : 15' వెడల్పు రోడ్. | 15.07.2025 11.07.2025 నాటికి రూ 2090959.23 (రూపాయలు ఇరవై లక్షల తొంభై వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది & పైసలు ఇరవై మూడు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 06.07-2025 |
| 2 | రుణఖాతా నెం.605639211766259 1. తౌటం మహేందర్ 2. తౌటం లావణ్య చిరునామా : తండ్రి కొమురయ్య, ఇం.నెం.16-4-840/బి/1, శివ నగర్, ఖిలా, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506002. మరియు ఇం.నెం. 16-4-544, శివ నగర్, వందన హై స్కూల్, వరంగల్, తెలంగాణ-506002. మరియు మహాలక్ష్మి శానిటరీ స్టోర్స్, దీని యజమాని ప్రాతినిధ్యం వహిస్తున్నారు, ఇం.నెం.16-10-492/బి, శివ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506002. | వరంగల్ ఫోర్ట్ సబ్ రిజిస్ట్రార్ మరియు వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మరియు వరంగల్ జిల్లా మరియు సిటీ, గొర్రెకుంటలోని సర్వే నెం.126లో లేబర్ కాలనీ వద్ద గల వరంగల్ ఫోర్ట్ గ్రామంలోని బ్లాక్-1 మరియు వార్డు నెం.11లో 150.00 చ.గ.లు లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావత్తు. సరిహద్దులు : తూర్పు : సిహెచ్. సదానందం యొక్క ఓపెన్ ప్లాట్, పడమర : లెద్దె రాజు (అమ్మకందారు) యొక్క ఓపెన్ ప్లాట్, ఉత్తరం : బి.ఎ.డి దాస్ గౌడ్ మరియు కొమురయ్య ఓపెన్ ప్లాట్, దక్షిణం : 30'-0" వెడల్పు రోడ్. | 15.07.2025 11.07.2025 నాటికి రూ.20,08,813.25 (రూపాయలు ఇరవై లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల పదమూడు & పైసలు ఇరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ తేది : 06.07-2025 |
| 3 | రుణఖాతా నెం.605607510145006 1. ముప్పిడి విజయలక్ష్మి 2. పంజా రాజ్ కుమార్ చిరునామా : ఇం.నెం. 25-11-174, బాపూజీ నగర్, కాజీపేట, హెచ్‌పి పెట్రోల్ పంప్ ఎదురుగా, వరంగల్-తెలంగాణ-506003 | వరంగల్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లాలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో (అర్బన్ జిల్లా) ఖాజీపేట్, శాంతినగర్ వద్ద గల 100 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల విస్తీర్ణం జిడబ్ల్యుఎంసి ఇం.నెం.25-8-196 (పాత ఇం.నెం.25-8-55/ఎ) గల ఖాళీ ప్రదేశంతో గల గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : వెంకటేష్ ఇల్లు, పడమర : 15' వెడల్పు రోడ్, ఉత్తరం : హైదరాబాద్‌కు వెళ్ళే 100' వెడల్పు రోడ్, దక్షిణం : వెంకటేష్ ఇల్లు. | 26.06.2025 25.06.2025 నాటికి రూ.20,50,451.90 (రూపాయలు ఇరవై లక్షల యాభై వేల నాలుగు వందల యాభై ఒకటి & పైసలు తొంభై మాత్రమే) ఎన్‌పిఎ తేది : 05.06.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) SMHFC వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో SMHFC సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. SMHFC అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/ లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ SMHFC వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు SMHFC కు హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద SMHFC కి లభించు అన్ని ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద SMHFC వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.

ప్రదేశం: సిద్దిపేట, వరంగల్, తెలంగాణ
తేది : 15.07.2025/ 26.06.2025
సం/-
అధీకృత అధికారి, ఎస్ఎంఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, C54 & 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి చెన్నై-600 032, టి.ఎన్.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన స్థిరాస్తి (ఆస్తులు) సెక్యూర్డ్ క్రెడిటార్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ లోన్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మక స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి దిగువ తెలిపిన వివరాల ప్రకారం "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద కాలమ్-(ఎ)లో సూచించిన విధంగా సందర్భాన్ని బట్టి రుణగ్రహీత/ తనఖాదారు(లు)/ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు) యొక్క (మరణించినందున)/న్యాయవారసులు, న్యాయప్రతినిధులు (తెలిసిన లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్(లు), అడ్మినిస్ట్రేటర్(లు), వారసుడు(లు) మరియు అస్సైని(లు)కు ఇందుమూలముగా పైన తెలిపిన విధంగా తెలియజేయడమైనది. అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా https://www.cholamandalam.com & www.auctionfocus.inలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయగలరు.

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(ల) పేర్లు | [B] రాబట్టుకోవలసిన మిగిలిన బకాయి మొత్తం (సెక్యూర్డ్ రుణాలు) | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనతా రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) / బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): HL25SDD000083041 1. శ్రీ/ శ్రీమతి సన్నీలా రాకేష్ 2. శ్రీ/ శ్రీమతి సన్నీల సుమిత్ర క్ర.సం. 1&2 కోసం చిరునామా: తండ్రి సైలా రాకేష్ కేరాఫ్ ఎస్ నగేష్, 7-45 పోచమ్మనగర్, మండలం మోమిన్‌పేట్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-501202, బావేశ్వర్ ఆలయం, రంగారెడ్డి, తెలంగాణ-501202. మరియు : యూ/సి ఇల్లు ప్లాట్ నెం. 66, మోమిన్‌పేట్, గ్రామ పంచాయతీ మోమిన్‌పేట్ (గ్రామం, మోమిన్‌పేట్ మండలం, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501202. | 29.07.2025 నాటికి రూ. 20,84,214/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై నాలుగు వేల రెండు వందల పద్నాలుగు మాత్రమే) | ఎస్ఆర్ఓ వికారాబాద్ జిల్లా వద్ద నమోదైన టి.ఎస్. వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట మండలం, మోమిన్‌పేట గ్రామం & గ్రామపంచాయతీ వద్దగల సర్వే నం. 343లో ప్లాట్ నం. 66లోని ఉత్తరం నుండి దక్షిణం 50' అ॥ X తూర్పు నుండి పడమర 27' అ॥ = 1350 చ.అ.లు. లేదా 150 చ.గ.లు. లేదా 125.41 చ.మీ.ల విస్తీర్ణం విక్రయదారు ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు:ఉత్తరం: ప్లాట్ నం. 57, దక్షిణం: 20' వెడల్పు భూమి తూర్పు: ప్లాట్ నం. 65, పడమర: ప్లాట్ నం. 67. | [illegible] | రూ.36.14,100/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల పద్నాలుగు వేల వంద మాత్రమే)<br>రూ.3,61,410/- (రూపాయలు మూడు లక్షల అరవై ఒక్క వేల నాలుగు వందల పది మాత్రమే) | 03.09.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరు డాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| | తనిఖీ తేది & సమయం : 01.09.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | | | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 02.09.2025న సా. 05.00 గం॥ల వరకు. | | | | | |
| 2 | రుణ ఖాతా నెం.(లు): HL01AGU000000301 1. శ్రీ/ శ్రీమతి వెంకట రమణ హనుమంతు 2. శ్రీ/ శ్రీమతి హనుమంతు భవానీ క్ర.సం. 1&2 కోసం చిరునామా: ఇం. నం. 9 27/2, ప్రశాంతి నగర్, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నలంద కళాశాల దగ్గర, కొత్తగూడెం, తెలంగాణ-507101. మరియు: ఫ్లాట్ నం. 105, మొదటి అంతస్తు, తాటిపల్లి లోటస్ గ్రాండ్ ఫ్లాట్ నెం.1, సర్వే నం. 134, బూడిద గడ్డ కొత్తగూడెం టౌన్ మున్సిపాలిటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం-507101. | 30.07.2025 నాటికి రూ. 23,93,229/- (రూపాయలు ఇరవై మూడు లక్షల తొంభై మూడు వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | కొత్తగూడెం కారిడార్ కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడెం వద్దగల సర్వే నం. 134లో (సమీప ఇం.నం. 2-4-153) 1704 చ.గ.ల. మొత్తం భూమి విస్తీర్ణంలో 50.37 చ.గ.ల భూమి అవిభాజ్యావాటాతో కలిపి కారు పార్కింగ్ 80 చ.అ.లు. మరియు (కార్పెట్ ఏరియా 721 చ.అ.లు.) 1083 చ.అ.ల. బిల్టప్ ఏరియా విస్తీర్ణం మొదటి అంతస్తులో తాటిపల్లి లోటస్ గ్రాండ్ యొక్క సెమి ఫినిష్డ్ ఫ్లాట్ నం. 105 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం:ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర:ఖాళీ ప్రదేశం. | [illegible] | రూ.35.49,000/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల నలభై తొమ్మిది వేలు మాత్రమే)<br>రూ.3,54,900/- (రూపాయలు మూడు లక్షల యాభై నాలుగు వేల తొమ్మిది వందలు మాత్రమే) | 05.09.2025న మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు (టెండరుడాక్యుమెంటు నిబంధనల ప్రకారం ప్రతి 5 ని॥లకు ఒకసారి అపరిమిత పొడిగింపులతో) |
| | తనిఖీ తేది & సమయం : 03.09.2025న ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల మధ్యన | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | | | | |
| | పాల్గొనుటకు బిడ్/ బయానా/ దరఖాస్తు కొరకు అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 04.09.2025న సా. 05.00 గం॥ల వరకు. | | | | | |

* చెల్లింపు తేది మరియు/ లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు. ఆస్తి తనిఖీకి సంబంధించి ఏదేని సహాయం కొరకు లేదా బిడ్డు డాక్యుమెంట్ పొందుటకు మరియు ఏవేని ఇతర విచారణల కొరకు శ్రీ వద్దే శ్రీనివాస్ రెడ్డి మొబైల్ నెం. 9502143193, ఇ-మెయిల్ ఐడి: vaddestr@chola.murugappa.com / శ్రీ విక్రమ్ రెడ్డి ఎరుపాక వారిని మొబైల్ నెం. 9291506151 ఇ-మెయిల్ ఐడి : vikrare@chola.murugappa.com./ శ్రీ గణేష్ రాం, సంప్రదించు నెం.9677002910, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/ సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణ భారములు లేవు.

తేది: 30.07.2025
ప్రదేశం: వికారాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడప్ చేయాలి

**రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**

**రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి**

**అభివృద్ధి పనుల భూసేకరణ అంశాలపై సమీక్షించిన కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూలై30(నినాదం):** జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్వీస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు సేవలు మరువలేనివి

**బోధన్ అయ్యప్ప సేవా సెక్రటరీ పోశెట్టి**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సెక్రటరీ పోశెట్టి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్ర క్షన్ దివ్యాంగుల పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రెటరీ పోశెట్టి మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 డి డైరెక్టర్ గా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు సూచించిన సేవా మార్గంలో తాము కూడా నడవడం జరుగుతుందని చెప్పారు. దివ్యాంగ విద్యార్థులకు అన్న ప్రసాదం, దివ్యంగా బాలలకు బట్టల పంపిణీ, ఎనర్జీ డ్రింక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి, ఎస్ సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేశ్వరి,డిస్ట్రిక్ట్ చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రమేష్, ప్రోగ్రాం కో చైర్మన్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ ఎన్ సాయి లయన్స్ క్లబ్ సభ్యులు శైలజ,అంతోని మేరీ, గంగామణి, మహాలక్ష్మి, నాగలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

**2024 ఐఏఎస్ బ్యాచ్‌లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివానిని అభినందించిన కలెక్టర్**



**ఖమ్మం, జూలై30(నినాదం):** మనలో ఉన్న పట్టుదలకు, కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. 2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ. రాజు, రజిత దంపతుల కుమార్తె ఇ. సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని, ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించగలరని అన్నారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు. మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

# ఇంటర్ విద్యార్థులకు.. బయోమెట్రిక్ అటెండెన్స్

**జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం):** రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ ప్రిన్సిపల్ లు విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడానికి విద్యార్థుల బయోడేటా, ఆధార్ ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్‌లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం 4,386 మంది విద్యార్థులు చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల, ఫర్నిచర్ , విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**ఖమ్మం, జులై 30(నినాదం):** ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజా నాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేయడం జరిగింది. ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**ఖమ్మం, జులై 30(నినాదం):** సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడు కుటుంబ సభ్యులకు బుధవారం రేగుల చిలక గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండపల్లి సత్యం అందించారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం రేగు చిలక గ్రామానికి చెందిన కేతినేని వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 60,000 రూ సీఎంఆర్ఎఫ్ చెక్కుని ప్రభుత్వం మంజూరు చేసింది. కాగా ఈ చెక్కునుగ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండపల్లి సత్యం ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కు, సత్యం కి ధన్యవాదాలు తెలియజేసినారు

# ఖమ్మంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన



**ఖమ్మం, జులై 30(నినాదం):** బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్తవ్యులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వద్దే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నానో డీఏపీ, యూరియా ఉత్పత్తులపై అవగాహన



**ఖమ్మం, జులై 30(నినాదం):** రైతులకు నానో డీఏపీ నానో యూరియా ఎరువుల ఉత్పత్తుల గురించి అవగాహన. మండలంలోని మంగ్యా తండా గ్రామపంచాయతీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా నానో డి ఏ పి ఎరువుల ఉత్పత్తుల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మండలంలో పత్తి పంటను బోధలు సాళ్ల పద్ధతులు అధికంగా సాగు చేయడం జరుగుతుందని ఈ పద్ధతిలో పాట్లు చేసే వీలు ఉండదు కావున, రసాయనక ఎరువులు అయినా యూరియా డి ఏ పి ను భూమి మీద చేసినట్లయితే వేసినటువంటి రసాయన ఎరువు వర్షానికి కొట్టుకుపోవటం ఎండకు ఆవిరి కావటం మరియు పంట మొక్కలు తీసుకోకపోగా కలుపు అధికంగా వచ్చేటటువంటి అవకాశం ఉంటుంది కావున రైతులు భూమి మీద అందించకుండా పైపాటుగా ఆకుల మీద నానో యూరియా నానో డీఏపీని పిచికారి చేసి వాడుకున్నట్లయితే మొక్క సమర్థవంతంగా ఎరువును ఉపయోగించుకుంటుంది అని రైతులకి సూచించడం జరిగింది. అదేవిధంగా ఖచ్చితమైన నీటి వసతి ఉన్నటువంటి రైతులు తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.

# ఘనంగా టీజీవీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం) :** తెలంగాణ విద్యార్థి పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జూలై 30న ఉద్యమాల అడ్డా ఉస్మానియా యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర పాలకుల మెడలు వంచి నీళ్ళు, నిధులు, నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు ఆసరాగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు. టిజీవిపి ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య %-% ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నింటిపై గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో బోధన్ డివిజన్ అధ్యక్షుడు నగేష్, జిల్లా కార్యదర్శి వినయ్, కార్యకర్తలు సుజిత్ , నిఖిల్, అఖిల్, ధర్మేందర్, మహేష్ , సిద్ధూ,సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం అందజేసిన పాత పెన్షన్ పోరాట సమితి నాయకులు**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 30 (నినాదం):** 2003 ఉద్యోగ, ఉపాధ్యాయులకు కోర్టు తీర్పు ను అమలు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఎస్ అమలు తేదీ 01.09.2004 కు ముందు నియామక నోటిఫికేషన్ లు విడుదలై 01.09.2004 తరువాత ప్రభుత్వం ఆలస్యం కారణంగా, నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని గతంలో కూడా కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఇవ్వడం జరిగిందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర హైకోర్టు కూడా 3 నెలలో 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని స్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరడంతో అయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సంతోష్ కుమార్, రాష్ట్ర కోశాధికారి గుంటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు అంబెల్లి శంకర్, విజయ్ కుమార్, మాణిక్యం, వేణు మాధవ్, జమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్‌షాపులను రద్దు చేయాలి

**పీసా గ్రామసభలో తీర్మాణం**




**గుండాల, జూలై 30(నినాదం):** గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో పీసా గ్రామసభను బుధవారం నిర్వహించారు. ఈ గ్రామసభలో పలు గ్రామాల ప్రజలు పాల్గొని మండలంలో మద్యం విక్రయంపై తమ అభిప్రాయాలను తెలిపారు. అధిక శాతం మెజారిటీ ప్రజలు వైన్స్ కే మద్దతు పలికగా, బెల్ట్ షాపులలో అధిక ధరలకు మద్యం అమ్మకంపై అభ్యంతరం తెలిపారు. వైన్స్ షాప్ లోనే అన్ని రకాల మద్యం అందుబాటులో ఉంచి, నిర్వాహకులు ఖచ్చితమైన సమయం పాటించాలని కోరారు. బెల్ట్ షాపులు నడపాలనుకుంటే అధిక ధరలకు అమ్మకుండా, ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని తీర్మాణం చేశారు.

**ప్రతీసారి ఇదే తీర్మాణం..**

ప్రతీసారీ గ్రామసభలో ఈ తీర్మాణాలే చేస్తున్నప్పటికీ మార్పేమి ఉండట్లేదని, బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నాగాని, ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. వైన్స్ షాప్ లో ఎంఆర్పీ కే విక్రయిస్తున్నా, అక్కడ అన్ని రకాల మద్యం లభ్యం కాకపోవడంతో ఇలా బెల్ట్ షాపులకు వెళ్తున్నారని, స్టాక్ పాయింట్ ద్వారా ఎంఆర్పీ ధర కంటే అదనంగా బెల్ట్ షాపులకు అమ్ముతుంటే, వారు ఇంకాస్త పెంచి విక్రయిస్తున్నారని వినికిడి. ఈసారైనా ఈ తీర్మానాన్ని పకడ్బందీగా అమలు చేస్తారా లేదా అనేది వేచి చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ గ్రామసభలో ఎంపీడీవో బాలరాజు, గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి, పీసా గ్రామసభ ఉపాధ్యక్షులు పెండకట్ల పెంటయ్య, పీసా గ్రామసభ కార్యదర్శి గోవింద నర్సింహా రావు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, జులై 30(నినాదం):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బండి లక్ష్మీనర్సు కూతురు హారిక ఇటీవల మరణించడంతో బుధవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని హారిక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హారిక పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. చిన్న వయసులోనే హారిక చనిపోవడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మరియు సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన గోసు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో జరిగిన దశదినకర్మకు హాజరైన మల్లి బాబు యాదవ్ కుమారుడు గోపి యాదవ్ ను, కుటుంబమును పరామర్శించి లక్ష్మయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ బండి లక్ష్మీ నర్సు, బండి ఉపేందర్, బండి ఎల్లయ్య, ధనియా కుల హనుమంతరావు చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు బత్తుల ఉపేందర్ బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, గుమ్మ సైదులు వెంకటకృష్ణ బట్టు గోపి, గోసి నాగయ్య, గోసి రమేష్ బంధుమిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విషజ్వరాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి



**వైరా, జులై 30 (నినాదం):** వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు వైద్య శిబిరాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. అశుద్ధ నీటి నిల్వలు, మురుగునీటి ప్రవాహం, చెత్త బస్తీల అభివృద్ధి లోపం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు విస్తరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆరోగ్య రక్షణకు ముందు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంతో పాటు, ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఆరోగ్య సిబ్బందిని గ్రామాలలో ఏర్పాటు చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదు" ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం స్పష్టం చేశారు.

# ఏపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

## సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత

### 12 బాక్సుల్లో భద్రపరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్

**హైదరాబాద్, జులై30(నినాదం):** ఆంధ్ర దేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకా పా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్‌హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైల్స్ పేరుతో దాచినట్లు సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తంను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నోరిప్పి అంగీకరించిన నిజాలు బయటపెట్టడంతో మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్లు- తెలుస్తోంది.పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం.హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలో వరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఏ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టెల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీ చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాలిరెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యులను అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

HINDUJA HOUSING FINANCE

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
ప్రధాన కార్యాలయం: నం.167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015.

అనుబంధం 4 | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12)ల క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడిన సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ కొరకు HHFL వారి ఛార్జీ లోబడి ఉంటుందని ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ అప్పలస్వామి దామోదర్ తండ్రి ఎ.సిద్దయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి గండికోట రజని భర్త ద.దామోదర్ (సహ-రుణగ్రహీత). నివాసం: ఇం.నెం. 10/293, మద్దినాయునిపల్లి, చిత్తూరు జిల్లా- 517112. రుణ ఖాతా నెంబర్: AP/NLR/TPTI/A000000250. | 20-03-2025 Rs.7,94,032/- | 30-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరాలు: తిరుపతి జిల్లా, పాకాల ఉప జిల్లా, పాకాల మండలం, మద్దినాయునిపల్లి గ్రామంలోని సర్వే నెం: 239/2, ఆ ఇంట్లో ఖాళీ స్థలం. సరిహద్దులు: ఉత్తరం: శ్రీ.యమునప్ప ఖాళీ స్థలం, దక్షిణం: పి.రాజా ఖాళీ స్థలం, తూర్పు: మొగిలయ్య మరియు శ్రీరాములయ్య స్థలాలు, పశ్చిమం: సి.సి.రోడ్. మొత్తం కొలతలు: తూర్పు-పడమర: 30 అడుగులు లేదా 9.14 మీటర్లు, ఉత్తరం- దక్షిణం: 34 అడుగులు, లేదా 10.36 మీటర్లు 1020 చదరపు అడుగులు లేదా 113.33 చదరపు గజాలు ఖాళీ స్థలం పూర్తిగా. | | |
| 2 | 1. శ్రీమతి కె. శాంతి భర్త కె.సురేంద్ర (రుణగ్రహీత), 2. శ్రీ కె. రవీంద్ర తండ్రి కె.సురేంద్ర (సహ-రుణగ్రహీత). నివాసం: ఇం.నెం. 1-45, మురళ్ళపల్లి పాలిసెంటర్ (గ్రా), శ్రీరంగరాజపురం(మం), చిత్తూరు జిల్లా- 517167. రుణ ఖాతా నెంబర్: AP/CTR/CHTR/A000000089. | 18-03-2025 8,68,805 /- | 30-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరాలు: చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటి నగరం ఉప జిల్లా, శ్రీ రంగరాజపురం మండలం, మురళ్ళపల్లి గ్రామం పంచాయతీ పరిధిలో సర్వే నెం: 149/9 లోని 193.33 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం, ఆర్‌సిసి పైకప్పు భవనంతో పాటు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్, దక్షిణం: సిమెంట్ రోడ్, తూర్పు: సురేంద్ర ఇల్లు పశ్చిమం: సి.సి.రోడ్. | | |
| 3 | 1. శ్రీమతి పి.లత భర్త పి.నాగరాజు (రుణగ్రహీత), 2. శ్రీ పి.నాగరాజు తండ్రి పి.కృష్ణయ్య (సహ-రుణగ్రహీత). నివాసం డోర్ నెం: 11-13, దామరకుంటవీధి(గ్రా) నల్లంపల్లి గ్రామపంచాయతీ బంగారుపాలెం (మం), చిత్తూరు జిల్లా-517416. రుణ ఖాతా నెంబర్ AP/CTR/CHTR/A000000086. | 25-04-2025 Rs.6,68,178/- | 30-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరాలు: చిత్తూరు జిల్లా, బంగారుపాలెం సబ్ జిల్లా, బంగారుపాలెం మండలం, నల్లంపల్లి (గ్రామ పంచాయతీ), నల్లంపల్లి (గ్రామం), దామరకుంటవారి గ్రామకంఠం, సర్వే నెం: 347/5, డోర్ నెం: 11-5 ద్వారా, ఖాళీ యావదస్తి. సరిహద్దులు: తూర్పు: 8 అడుగుల వెడల్పు మార్గం మరియు బండి ఇల్లు, పశ్చిమం: అమరా పాండియ బాల నాయుడు భూమి ఉత్తరం: కృష్ణయ్య ఇల్లు దక్షిణం: పి. కొంతి వెంకట్రామ స్థలం తూర్పు: 34 అడుగులు, పడమర: 28 అడుగులు, ఉత్తరం - దక్షిణం: 43 చదరపు అడుగులు, 133.77 చదరపు గజాలు, మరియు ఆర్‌సిసి ఇల్లు: 596.25 చదరపు అడుగులు. | | |
| 4 | 1. శ్రీమతి పి. సావిత్రి భర్త పి.విజయ్ కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీ పి.విజయ్ కుమార్ తండ్రి పి.భుజంగయ్య (సహ-రుణగ్రహీత). నివాసం: ఇం.నెం. 3-17, ఎర్రవరిపల్లె, పూతలపట్టు మండలం, చిత్తూరు జిల్లా- 517124. రుణ ఖాతా నెంబర్: AP/NLR/TPTI/A000000248. | 18-03-2025 Rs.7,90,974/- | 30-07-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరాలు: తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, పూతలపట్టు మండలం, ఎర్రవరిపల్లె పల్లె పోస్ట్, ఎర్రవరిపల్లె గ్రామ పంచాయతీ గ్రామకంఠం, సర్వే నెం 290, పూతలపట్టు, ఖాళీ స్థలం యావదస్తి. సరిహద్దులు: ఉత్తరం: జి.వరదిరి యొక్క ఇల్లు, దక్షిణం: సి సి రోడ్, తూర్పు: సి సి రోడ్, పశ్చిమం: వి. నాగరాజా ఇల్లు. కొలతల వివరాలు తూర్పు-పడమర: 36 అడుగులు, లేదా 10.97 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 34 అడుగులు, లేదా 10.36 అడుగులు, 1224 చదరపు అడుగులు, లేదా 136. చదరపు గజాలు పూర్తిగా ఖాళీ స్థలం. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేదీ: 31-07-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులు

**వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు**

**పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి**

**సింగపూర్‌లోని వివిధ**

**దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు**



**అమరావతి, జూలై30(నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ- పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్శిటీ- కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు.

ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-÷ఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు- చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న -టె-మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పొరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

**జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు**

**లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు**

**వైఎస్ జగన్ పర్యటనల మీద**

**విషం చిమ్ముతున్నారు**

**బ్రిటిషర్లకు, మీకు తేడా లేదు...**

**వారికి పట్టిన గతే మీకూ పడుతుంది**

**మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు**



**అమరావతి, జూలై30(నినాదం):** అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళ మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా. మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.


# ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

**మొత్తం 70 గేట్లను ఎత్తిన అధికారులు**



**విజయవాడ, జూలై30(నినాదం):** కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో.. మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు.. అందులో 15 గేట్లను 2 అడుగుల మేర, మిగతా 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి నీటిని వదులుతున్నారు.. బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులకు చేరగా.. ప్రమత్తమైన అధికారులు.. బ్యారేజీ కెపాసిటీ- 3.07 టీఎంసీలు దాటకుండా జాగ్రత్త పడుతున్నారు.. సముద్రంలోకి 60,875 క్యూసెక్కుల నీరు వెళ్తుండగా.. కృష్ణా తూర్పు కాలువకు 10,207 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ కాలువకు 5527 క్యూసెక్కుల నీరు.. గుంటూరు ఛానెల్ కు 200 క్యూసెక్కుల నీరు.. ఇలా మొత్తం ఇన్ ఫ్లోలో, ఔట్ ఫ్లోలో 72,909 క్యూసెక్కులుగా ఉంది.. అంటే.. ఇన్‌ఫ్లోలో రూపంలో వస్తున్న నీటిని మొత్తం.. అదే తరహాలో బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

# నిధులు దారిమళ్లించిన జగన్ : అచ్చన్న



**విజయవాడ, జూలై30(నినాదం):** జగన్ హయాంలో రైతులకు రూపాయికే బీమా అమలు చేస్తామని జగన్ మూడేళ్ల పాటు-ప్రీమియం ఎగ్గొట్టారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. అసెంబ్లీలో బీమా చెల్లించామని అబద్ధాలు చెప్పడమే కాకుండా.. జీవో కూడా లేకుండా మోసం చేశారని ధ్వజమెత్తారు. బుధవారం విజయవాడలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రూ.3,138 కోట్ల బీమా బకాయిలు పెండింగ్‌లో ఉండేందుకు కారణం అప్పటి ప్రభుత్వం ప్రీమియం చెల్లించకపోవడమేనన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బీమా పథకం మళ్లీ మొదలుపెట్టామని చెప్పారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ. 3,156 కోట్లు జమ చేస్తామని తెలిపారు. పులివెందుల రిజర్వాయర్ నీటిని రైతులకు కాకుండా తన బంధువుల కంపెనీలకు జగన్ మళ్లించారని అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
CIN U65922TN2015PLC10093,
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
www.hindujahousingfinanace.com

అనుబంధము-IV | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద పర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ పున్నయ్య కట్ట, తండ్రి కట్ట ఇస్రాయేలు (రుణగ్రహీత), 2. శ్రీమతి ప్రశాంతి కట్ట, భర్త పున్నయ్య, (సహ-రుణగ్రహీత), నివాసం: ఇం.నెం. 9-157, చెరుకూరు గ్రామం, పర్చూరు మండలం, చీరాల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 523169. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000156. | 27-02-2025, రూ. 8,63,729/- (రూపాయలు ఎనిమిది లక్షల అరవై మూడు వేల ఏడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 27-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఎస్ఆర్ఓ పుర్చూరు పరిధిలో ఇండియా - 523169, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్, చీరాల, పర్చూరు మండలం, చెరుకూరు గ్రామము, సర్వే నెం. 686/2ఎలో 242 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇండి డోర్ నెం. 9-157, అసెస్‌మెంట్ నెం. 1667 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కనపర్తి కాంతా రావ్ యొక్క ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు, తూర్పు: మేక శేషయ్య యొక్క ఇల్లు, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 2 | 1. శ్రీ పెన్మెత్స ఎస్‌విఎం కృష్ణం రాజు (రుణగ్రహీత), 2. శ్రీమతి పెన్మెత్స వరలక్ష్మి ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ పెన్మెత్స రేవంత్ కుమార్ వర్మ ...(2వ సహ-రుణగ్రహీత), నివాసం: ఇం.నెం. 0-0, ఒంటిమామిడి, తొండంగి మం॥, ధనవాయిపేట, తూర్పు గోదావరి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 533408. రుణ ఖాతా నెం. AP/VKP/NRPT/A000000042. | 27-03-2025, రూ. 18,39,401/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఒక్కటి మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఎస్ఆర్ఓ తుని, తూర్పు గోదావరి జిల్లా, తొండంగి మండలం, ఒంటిమామిడి గ్రామము, ఒంటిమామిడి గ్రామ పంచాయతీలోని తొండంగి రెవెన్యూ సర్వే నెం. 505/1 పరిధిలో 250 చ॥గ॥లు లేదా 209.00 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి స్లాబ్డ్ ఇంటి పాత డోర్ నెం. 2-126 మరియు కొత్త డోర్ నెం. 2-32, అసెస్‌మెంట్ నెం. 182 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మాచినీడు దొరయ్య యొక్క ఇంటి స్థలం, దక్షిణం: యరమిల్లి సత్యం యొక్క గోడ, పడమర: బూపతిరాజు సుబ్బరాజు @ నాగరాజు, ఉత్తరం: రోడ్డు. | | |
| 3 | 1. శ్రీ దోమ జగన్నాథ్ ...(రుణగ్రహీత), 2. కుమారి దోమ కుమారి ...(సహ-రుణగ్రహీత), నివాసం: డి.నెం. 44-13-6ఇ, పరదేశమ్మ పేట, జగన్నాయకపురం, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ %- 533002. రుణ ఖాతా నెం. AP/RJM/KKND/A000000051. | 24-04-2025, రూ. 9,35,056/- (రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల యాభై ఆరు మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్, కాకినాడ ఎస్ఆర్ఓ, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ జగన్నాధపురం, బహదూర్ షా వీధి, సర్వే నెం. 460/1లో 35.55 చ॥అ॥లు లేదా లేదా 29.72 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనం ఉత్తరం వైపున ఉన్న పాత డి.నెం. 44-13-14, తదుపరి డి.నెం. 44-13-6, ప్రస్తుత డి.నెం. 44-13-6/ఎల యావదాస్తి. సరిహద్దులు: స్థలం యొక్క కొలతలు: తూర్పు నుండి పడమర: 20 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 16 అడుగులు, మొత్తం: 35.55 చ॥గ॥లు లేదా 29.72 చ॥మీ॥లు. సరిహద్దులు: తూర్పు: 3 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం, పడమర: పొంటడ్ల టాటారోకు చెందిన ఇల్లు, ఉత్తరం: రేకాడి శ్రీనుకు చెందిన ఇల్లు, దక్షిణం: కార్యనిర్వాహకుడికి చెందిన భాగం. | | |
| 4 | 1. శ్రీమతి పిరాధి అర్చన కుమారి ....(రుణగ్రహీత) 2. శ్రీ పిరాధి విష్ణు వర్ధన్ ...(సహ-రుణగ్రహీత), నివాసం: ఫ్లాట్ నెం. 211, రెడ్ రోజ్ బ్లాక్, రెండవ అంతస్తు, సింగపూర్‌సిటీ, దాసన్నపేట దగ్గర, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. రుణ ఖాతా నెం. AP/VKP/VJNR/A000000087. | 14-05-2025, రూ. 13,14,880/- (రూపాయలు పదమూడు లక్షల పధ్నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: విజయనగరం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు విజయనగరం మున్సిపాలిటీ మరియు జిల్లా, సర్వే నెం. 817 భాగము కవర్ చేయబడి మహారాజుపేట సౌత్ వార్డ్‌లోని డోర్ నెం. 27-23-1 లేన్ వద్ద మొత్తం 27,157 చ॥గ॥లు లేదా 22706.70 చ॥మీ॥లలో 33 చ॥గ॥లు లేదా 27.59 మీటర్ల విస్తీర్ణంలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా దానితో పాటు "రెడ్ రోజ్ బ్లాక్" లోని సి-బ్లాక్‌లోని మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం: ఆర్ఆర్/211 కలిగిన నివాస ఫ్లాట్, 860 చ॥అ॥ల విస్తీర్ణం (కామన్ ఏరియాలు కలుపుకొని మరియు బాల్కనీతో సహా) మరియు సింగపూర్ నగరంలోని స్టిల్ట్ అంతస్తులో 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ యావదాస్తి. సరిహద్దులు: మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: గెడ్డ, దక్షిణం: డాల్ఫిన్ హైట్స్, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 60 అడుగుల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం: ఆర్ఆర్/211లో "రెడ్ రోజ్ బ్లాక్" లోని సి-బ్లాక్ లోని మొదటి అంతస్తు కొరకు సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: మెట్లు. | | |
| 5 | 1. కుమారి గుమ్మడి గంగ ....రుణగ్రహీత, 2. శ్రీ గుమ్మడి గణేష్ ...సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 7-6, వొమ్మవరం, ఎస్ రాయవరం మం॥, అనకాపల్లి, వొమ్మవరం, రూరల్, ఆంధ్రప్రదేశ్ - 531060. రుణ ఖాతా నెం. AP/VKP/ANAK/A000000220 | 14-05-2025, రూ. 7,76,398/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల తొంభై ఎనిమిది మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఎస్ఆర్ఓ రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, విశాఖపట్నం జిల్లా, ఎస్. రాయవరం మం॥, వొమ్మవరం రెవెన్యూ గ్రామము మరియు పంచాయతీ వద్ద సర్వే నెం. 160లో 194.22 చ॥గ॥లు లేదా 162.39 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణములోని డోర్ నెం. 3-374 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గోరింట్ల గంగరాజు యొక్క స్థలం, పడమర: రెడ్డిపల్లి అప్పారావ్ యొక్క స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పాత్‌వే, దక్షిణం: షేక్ సైదులు యొక్క స్థలం. | | |
| 6 | 1. శ్రీ నాగం వరహాల బాబు ....రుణగ్రహీత, 2. శ్రీమతి నాగం దుర్గా దేవి ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 2-161, పనసపాడు, కాకినాడ రూరల్, సీతా రామ కాలనీ, కాకినాడ, ఆంధ్రప్రదేశ్ - 533005. రుణ ఖాతా నెం. AP/RJM/KKND/A000000085. | 21-03-2025, రూ. 25,12,909/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల పన్నెండు వేల తొమ్మిది వందల తొమ్మిది మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తూర్పు గోదావరి జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట ఎస్ఆర్ఓ, పనసపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలోని ఆర్.ఎస్. నెం. 258/10సి లో 73 చ॥గ॥లు లేదా 61.32 చ॥మీ॥ల స్థలంతో పాటు ఫ్లాట్ నెం. 68 క్రింద ఎ. 2.263 సెంట్ల భూమి ఎ. 2.263 భూమిని రోడ్ల కోసం కొంత స్థలాన్ని వదిలివేసి మిగిలిన విస్తీర్ణంలోని ఇంటితో పాటు డి.నెం. 2-161 (పన్ను రసీదు ప్రకారం) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30 అడుగులు: ఫ్లాట్ నెం. 67లోని స్థలం, పడమర: 30 అడుగులు: ఫ్లాట్ నెం. 69లోని స్థలం, ఉత్తరం: 22 అడుగులు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: 22 అడుగులు: ఫ్లాట్ నెం. 82లోని స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులలో 73 చ॥గ॥లు లేదా 61.32 చ॥మీ॥ల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మొదలైన వాటితో కూడిన ఇల్లు. | | |
| 7 | 1. శ్రీమతి రాజ రాజేశ్వరి కొల్లపురెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీ దుర్గా వర ప్రసాద్ కొల్లపురెడ్డి ...1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ దుర్గా ప్రసాద్ రావ్ వేరుకొండ ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 54-12-11/2, ఇడబ్ల్యుఎస్ 52 ఎపిఐఐసి కాలనీ, ఆటోనగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520007. రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000621. | 14-05-2025, రూ. 22,43,689/- (రూపాయలు ఇరవై రెండు లక్షల నలభై మూడు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా విజయవాడ సబ్ జిల్లా, విజయవాడ అర్బన్ మండలం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విద్యాధరపురం ఏరియా, గాంధీ నగర్, ఆర్.ఎస్. నెం. 166/4లో 145.1 చ॥గ॥లు లేదా 121.32 చ॥మీ॥ల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి భవనం డోర్ నంబర్ 5-7-23, అసెస్‌మెంట్ నంబర్ 1073014592 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: వేరుకొండ లీలా కృష్ణకు చెందిన ఆస్తి, పడమర: వేరుకొండ లీలా కృష్ణకు చెందిన ఆస్తి, ఉత్తరం: ఉమ్మడి మార్గం. | | |
| 8 | 1. శ్రీ నరసింహా రావ్ మన్నవ ....రుణగ్రహీత, 2. శ్రీమతి యమునాంజని మన్నవ దుర్గా .....సహ-రుణగ్రహీత, నివాసం: 5-42, ఉప్పలూరు, కృష్ణా, ఉప్పలూరు, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521151. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000853. | 21-03-2025, రూ. 9,96,143/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల నూట నలభై మూడు మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: ఐటం నెం. 1: కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఉప్పలూరు గ్రామము వద్ద ఆర్.ఎస్. 256/6లో 629.2 చ॥గ॥ల (దానికి సమానమైన 526.09 చ॥మీ॥లు) విస్తీర్ణములోని 340 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్.సి.సి. నివాస భవనం, 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఎ.సి.సి. షెడ్ డోర్ నెం. 5-24, అసెస్‌మెంట్ నెం. 846 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆర్ & బి రోడ్డు, దక్షిణం: మండల పరిషత్ పాఠశాల, పడమర: అన్నే సీతారామేశ్వరరావు యొక్క ఆస్తి, ఉత్తరం: దివి గోపాల కృష్ణమాచార్యులు యొక్క ఆస్తి. ఐటం నెం. 2: కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఉప్పలూరు గ్రామములోని డోర్ నెం. 5-24 వద్ద ఆర్.ఎస్. 275/3లో 193.6 చ॥గ॥లు దానికి సమానమైన 161.87 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస ఖాళీ స్థలం డోర్ నెం. 5-24 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ముసునూరు సూర్య ప్రకాశరావు యొక్క స్థలం, దక్షిణం: మండల పరిషత్ పాఠశాల మరియు తాటి వెంకటేశ్వరరావు యొక్క స్థలం, పడమర: మైనేని పార్వతమ్మ యొక్క స్థలం, ఉత్తరం: పంట కాలువ. | | |
| 9 | 1. శ్రీ ఎస్ ఎస్ ప్రదీప్ కొమ్మకంటి ....రుణగ్రహీత, 2. శ్రీమతి హేమరత్నం విస్సకోటి .....సహ-రుణగ్రహీత, డి.నెం. 5-189, దేవరపల్లి, రాజమండ్రి, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534313. రుణ ఖాతా నెం. AP/RAJ/THRD/A000000778. | 24-04-2025, రూ. 9,54,273/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల రెండు వందల డెబ్బై మూడు మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, దేవరపల్లి మండలం, దేవరపల్లి గ్రామ పంచాయతీ, దేవరపల్లి, అర్.ఎస్. నెం. 1283/2, డోర్ నెం. 5-178 దగ్గర, 98 చ॥గ॥ల విస్తీర్ణములోని స్థలం మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పందుల సూర్యకాంతం యొక్క స్థలం, ఇల్లు 42'-0", దక్షిణం: మురుగు కాలువ 21'-0", పడమర: కాళ్ల దుర్గ స్థలం, ఇల్లు 42'-0", ఉత్తరం: పంచాయితీ రోడ్డు, విస్తీర్ణం: 98 చ॥గ॥ల స్థలం మరియు అందులో ఆర్‌సిసి భవనం. | | |
| 10 | 1. శ్రీ ఆదినారాయణ బోడపాటి ....రుణగ్రహీత, 2. శ్రీమతి విమల బోడపాటి .....సహ-రుణగ్రహీత, 3. శ్రీ బిక్షాలు బోడపాటి ...1వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-67, వైఎస్ఆర్ విగ్రహం దగ్గర, గోరంట్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522034. రుణ ఖాతా నెంలు. AP-VWD-BENZ-A000000070 & AP/VWD/VJDA/A000000212. | 23-12-2024, రూ. 11,74,994/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై నాలుగు మాత్రమే) | 25-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ కొరెటిపాడు, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ కొరెటిపాడు, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గోరంట్ల గ్రామము మరియు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్. నెం. 34/2లో 59.16 చ॥గ॥లు లేదా 49.46 చ॥మీ॥ల విస్తీర్ణములోని డి.నెం. 5-66, 5-67, అసెస్‌మెంట్ నెం. 134509 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బి. కృపా రావు యొక్క ఆస్తి, దక్షిణం: బజార్, పడమర: బి. పెద మోహన్ రావు యొక్క ఆస్తి, ఉత్తరం: బి. అంకమ్మ రావు యొక్క ఆస్తి. | | |
| 11 | 1. శ్రీ కిలారి రఘు కాంత్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి పాలూరి సుకన్య .....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-102, సారిపల్లి, రూరల్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535218. రుణ ఖాతా నెం. AP/VKP/VJNR/A000000355 | 24-04-2025, రూ. 15,63,710/- (రూపాయలు పదిహేను లక్షల అరవై మూడు వేల ఏడు వందల పది మాత్రమే) | 29-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: విజయనగరం జిల్లా, ఎస్ఆర్ఓ విజెడ్ఎం ఆర్ఓ పరిధిలో, విజయనగరం పట్టణం, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, జమ్మూ నారాయణపురం, ఆనందపురం కాలనీ, ఎస్.నెం. 57/2 భాగముతో కవర్ చేయబడి "శ్రీ సాయి రెసిడెన్సీ" అనే పేరుగల భవనములో 360 చ॥గ॥లలో 32.72 చ॥గ॥ల అవిభాజ్యవాటా మరియు పేర్కొనబడని స్థలంలోని ఫ్లాట్ నెం. 65లోని 800 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా గల ఫ్లాట్ నెం. ఎస్-3, రెండవ అంతస్తు, అసెస్‌మెంట్ నెం. 1093046367 & ఎస్.సి. నెం. 121102జి202001270 యావదాస్తి. సరిహద్దులు: స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 66 ఖాళీ స్థలం, దక్షిణం: లేఅవుట్ రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 64 ఖాళీ స్థలం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 53 ఖాళీ స్థలం, ఫ్లాట్ నెం. ఎస్-3 యొక్క సరిహద్దులు: తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: కామన్ కారిడార్, పడమర: కారిడార్, ఉత్తరం: ఖాళీ ప్రదేశం. | | |
| 12 | 1. శ్రీమతి వెంకట లక్ష్మి మేడేపల్లి ....రుణగ్రహీత, 2. శ్రీ నాగేంద్ర బాబు మేడేపల్లి .....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 19/413, ఎఎన్ఆర్ కాలేజ్ రోడ్, ప్రభుత్వ పాఠశాల, పెద్దపేట, బేతవోలు, గుడివాడ - 521301. రుణ ఖాతా నెం. AP/GNT/CHRL/A000000001. | 03-02-2025, రూ. 10,12,535/- (రూపాయలు పది లక్షల పన్నెండు వేల ఐదు వందల ముప్పై ఐదు మాత్రమే) | 29-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: షెడ్యూల్: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ, గుడివాడ, గుడివాడ మున్సిపల్ ఏరియా, గుడివాడ మున్సిపల్ వార్డు నెం. 19, బేతవోలు గ్రామము, బేతవోలు గ్రామ పంచాయతీ ఏరియా, ఆర్ఎస్ నెం. 188/5 లో 219 చ॥గ॥లు లేదా 183.10 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణంతో కూడిన భూమి మరియు సెమీ-ఫినిష్డ్ ఆర్.సి.సి. భవనము డోర్ నెం. 19-412, అసెస్‌మెంట్ నెం. 1068010880 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు - 49.6 అడుగులు, దక్షిణం: వరిగని లిల్లీ గ్రేస్ కు చెందిన ఆస్తి - 39.4 అడుగులు, పడమర:రేలేటి సెరిన్ కు చెందిన ఆస్తి - 48.11 అడుగులు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు - 44.6 అడుగులు. | | |
| 13 | 1. శ్రీ శ్రీను నలుకుర్తి ....రుణగ్రహీత, 2. శ్రీమతి గ్లోరి నలుకుర్తి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-61, వెంకటాపురం, మోపిదేవి, అర్బన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521130. రుణ ఖాతా నెం. AP/VWD/BENZ/A000000736. | 25-03-2025, రూ. 5,35,832/- (రూపాయలు ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై రెండు మాత్రమే) | 29-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, చల్లపల్లి ఉప జిల్లా, మోపిదేవి మండలం, వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధి, వెంకటాపురం గ్రామం, ఆర్.ఎస్. నెం. 14/3లో 145.2 చ॥గ॥ల స్థలం విస్తీర్ణంలోని ఆర్‌సిసి డాబా ఇంటి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు పంచాయితీ రోడ్, దక్షిణం: అరుంబాక అబ్రహం స్థలం, పడమర: పంట బోదే, ఉత్తరం: నలుకుర్తి ప్రభాకరరావు స్థలం. | | |
| 14 | 1. శ్రీ సిద్ద లలిత శశాంక మౌల్ ....రుణగ్రహీత, 2. కుమారి సిద్ద రామలక్ష్మి ....సహ-రుణగ్రహీత, నివాసం: 3-160, మెయిన్ రోడ్, కరప మం॥, కరప, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 533462. రుణ ఖాతా నెం. AP/RAJ/KNDA/A000000035. | 14-05-2025, రూ. 6,37,727/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల ఇరవై ఏడు మాత్రమే) | 30-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కరప మండలం, తాళ్లరేవి ఎస్ఆర్ఓ, కరప గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రామచంద్రపురం కాకినాడ హైవే రోడ్డుకు కుడి వైపు, సర్వే నెం. 425లో 113 చ॥గ॥ల విస్తీర్ణంలోని టెర్రస్డ్ ఇంటి స్థలం డి.నెం. 3-160, ప్రస్తుత డి.నెం. 3-165 (పన్ను రసీదు ప్రకారం) యావదాస్తి. సరిహద్దులు: స్థలం యొక్క కొలతలు: ఐటం నెం. 1: తూర్పు నుండి పడమర: 55 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 19 అడుగులు, మొత్తం 113 చ॥గ॥లు. ఐటం నెం. 2: 113 చ॥గ॥ల స్థలంలోని టెర్రస్ ఇంటి సరిహద్దులు: తూర్పు: 55 అడుగులు: రెడ్డి వెంకట రమణకు చెందిన ఇల్లు, పడమర: 55 అడుగులు: మార్గం (1 గజం వెడల్పు), ఉత్తరం 19 అడుగులు: ప్రధాన రహదారి, దక్షిణం: 17 అడుగులు: మాధవరపు ప్రజలకు చెందిన స్థలం . | | |
| 15 | 1. శ్రీమతి జయ లక్ష్మి అనుమోలు ....రుణగ్రహీత, 2. శ్రీ రాజ అనుమోలు ....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 2-24, రామాలయం దగ్గర, 2వ వార్డు, తాడిగడప, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521137. రుణ ఖాతా నెం. AP/VWD/VJDA/A000000673. | 21-03-2025, రూ. 9,48,312/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల పన్నెండు మాత్రమే) | 27-07-2025 |
| | వడ్డీ సృష్టించబడిన సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ: షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ అధికారి, వై.ఎస్.ఆర్. తాడిగడప మున్సిపాలిటీ ఏరియా, తాడిగడప, ఆర్.ఎస్. నెం. 92/1, 328.85 చ॥గ॥లు లేదా 274.95 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మేడసాని పార్వతమ్మకు చెందిన ఆస్తి, దక్షిణం: 5 అడుగుల వెడల్పు గల మార్గం, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: తాటినేని రామమోహనరావుకు చెందిన ఆస్తి . | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 31.07.2025,
(అధీకృత అధికారి) హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# జగన్ నెల్లూరు పర్యటన షెడ్యూల్ విడుదల

**నెల్లూరు, జూలై30(నినాదం):** మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేటి నెల్లూరు పర్యటన షెడ్యూలు విడుదల అయింది. గురువారం ఉదయం 9 గంటలకు తాడేపల్లి నుంచి బయల్దేరి నెల్లూరు చేరుకుంటారు. నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో జగన్ ములాఖత్ అవుతారు. ఆ తర్వాత నెల్లూరు పట్టణంలోనే నివాసం ఉంటున్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌ను కలిసి మాట్లాడతారు. తర్వాత జగన్ అక్కడి నుంచి బయల్దేరి తాడేపల్లికి చేరుకుంటారు.



# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

సంపాదకీయం

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడిరది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ –వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామర్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

– బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేనున్న లక్ష్యం

– పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర

రంగారెడ్డి, నినాదం: బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్దం అవుతోంది. ఢల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోద యోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జులై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్దం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు–కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు,



పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు–, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు– చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు– పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేవాల మేరకు సెప్టెంబర్‌లోగా స్తానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం



ఏటా హామీలే తప్ప
ఆఉకునే ప్రయత్నం లేదు
వరదలు ముంచెత్తినా
పట్టింపు లేని పాలకులు

ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుతు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జల దిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్దులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడం లేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.



# రష్యాలో భారీ భూకంపం

రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
సునామీ హెచ్చరికల జారీ
రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
అత్యవసర హెచ్చరికలు జారీ
సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

**మాస్కో,జూలై30(నినాదం):**


రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను దృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడిరచింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు– జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు– అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్–కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్‌స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు– వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు– జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే.

## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం

రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు– ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడిరచింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు– చుట్టు–పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

## సునామతో భారీగా ఎగిసిపడ్డ అలలు


సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా దయూచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు– థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు– ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ–మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు– అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు– అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు– ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు– చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రీటియం, కార్బన్–14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

(ఆధ్యాత్మిక చింతన)

పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరం లోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్ది కొద్దిగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్లా? పెరిగినట్లా?... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లి పోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.





# అతినిద్ర అనర్థమే!

ఆరోగ్యంగా ఉండాలంటే.. తగినంత నిద్ర అవసరం. నిద్ర కరువైతే.. లేనిపోని రోగాలు రావడం ఖాయం. అయితే, ఎక్కువసేపు పడు కున్నా.. ఆరోగ్యానికి హానికరమేనట. అతిగా నిద్రపోవడం వల్ల మెదడు పనితీరు దెబ్బతినడంతోపాటు దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయని 'స్లీప్ హెల్త్ ఫౌండేషన్' హెచ్చరిస్తున్నది. తాజాగా, 21 లక్షల మంది 'హెల్త్‌ట్రాక్'ను విశ్లేషించి.. 'నిద్ర–ఆరోగ్యం'పై పలు ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. ఏడు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోయే వారిలో మరణాల ప్రమాదం 14 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. అదే తొమ్మిది, అంత కంటే ఎక్కువ గంటలు నిద్రపోయేవారిలో ఈ ప్రమాదం.. 34 శాతం ఉన్నట్లు వెల్లడించింది. అతిగా నిద్రపోవడం శరీర అంతర్గత ఆరోగ్య సమస్యలను సూచిస్తుంది. నిజానికి.. ఏడు నుంచి తొమ్మిది గంటల నాణ్యమైన నిద్ర ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. అంతకుమించితే.. అనారోగ్య సమస్యలు పలకరిస్తాయని 'స్లీప్ హెల్త్ ఫౌండేషన్' ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. మంచం మీద ఎక్కువ సమయం గడపడం జీవితకాలంపై మాత్రమే ప్రభావం చూపదనీ, మనసుతోపాటు శరీరాన్ని కూడా దెబ్బ తీస్తుందని చెబుతున్నారు. తొమ్మిది గంటలకన్నా ఎక్కువసేపు నిద్రపోయే వారిలో మెదడు పనితీరు, జ్ఞాపకశక్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. అధిక నిద్ర వల్ల నిరాశ, జీవక్రియ సమస్యలు, బరువు పెరగడం, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. నిద్రలేమితోపాటు అతినిద్ర కూడా స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇక అనారోగ్యం, గుండె జబ్బులు, నిరాశ, మధుమేహం లాంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవాళ్లు ఎక్కువగా నిద్రపోతుంటారు. మందుల దుష్ప్రభావం కూడా అతినిద్రకు ఓ కారణమే! చాలామందిలో స్లీప్ అప్నియా, నిద్రలో అంతరాయాల వల్ల.. ఎక్కువసేపు పడకపైనే తిష్ట వేస్తారు. ఈ సమస్య నుంచి బయటపడటానికి నిద్రను కంట్రోల్‌లో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. నిద్రా సమయాన్ని ఎప్పటికపుడు ట్రాక్ చేస్తుండాలనీ, ఇందుకోసం హెల్త్ ట్రాకర్లు, స్మార్ట్ వాచీలను ఆశ్రయించొచ్చనీ చెబుతున్నారు.

# చుండ్రు ఇబ్బందులు పెడుతుందా..?

## అయితే ఈ నాచురల్ టిప్స్‌ను పాటించండి

ప్రస్తుతం చాలా మందిని చుండ్రు సమస్య ఇబ్బందులకు గురి చేస్తోంది. చుండ్రు వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ఫంగస్ లేదా ఈస్ట్ ఇన్‌ఫెక్షన్ కారణంగా, దీర్ఘకాలంగా మందులను వాడడం, థైరాయిడ్ వంటి వ్యాధులు ఉండడం, స్నానం చేసే నీరు, కాలుష్యం, ఒత్తిడి, ఆందోళన వంటి అనేక కారణాల వల్ల చాలా మందికి చుండ్రు వస్తోంది. అయితే చర్మ ఇన్‌ఫెక్షన్ కారణంగా వచ్చే చుండ్రుకు మాత్రం కచ్చితంగా డాక్టర్ సలహాను తీసుకోవాలి. కానీ సాధారణ చుండ్రును పోగొట్టుకునేందుకు ఖరీదైన షాంపూలు, చికిత్సలు వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా చుండ్రును తొలగించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. చుండ్రును తగ్గించేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ ఎంతగానో పనిచేస్తుంది. ఈస్ట్ లేదా ఫంగస్ జుట్టులో పెరగడాన్ని ఇది నిరోధిస్తుంది.



**యాపిల్ సైడర్ వెనిగర్..**

యాపిల్ సైడర్ వెనిగర్‌ను కొద్దిగా తీసుకుని దానికి అంతే మొత్తంలో నీళ్లను కలపాలి. ఈ మిశ్రమా న్ని జుట్టుపై పోసి బాగా మర్దనా చేయాలి. 5 నుంచి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత చల్లని నీటితో కడిగేయాలి. ఇలా వారంలో 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. చుండ్రు నుంచి బయట పడవచ్చు. కొబ్బరినూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. జుట్టు కుదుళ్లు పొడిగా ఉండడాన్ని నివారిస్తుంది. దీంతో చుండ్రు నుంచి బయట పడవచ్చు. కొబ్బరినూనెలో సహజసిద్ధమైన యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఫంగస్ కారణంగా వచ్చే ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. దీంతో చుండ్రు నుంచి బయట పడవచ్చు. 2 లేదా 3 టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెను తీసుకుని కొద్దిగా వేడి చేయాలి. దీన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా రాయాలి. బాగా మర్దనా చేసిన తరువాత 30 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. తరువాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా వారంలో 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. చుండ్రు పోవడమే కాకుండా శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. ఆరోగ్యంగా ఉంటాయి.



**టీ ట్రీ ఆయిల్..**

చుండ్రును తగ్గించి శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో టీ ట్రీ ఆయిల్ కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి ఫంగస్, ఈస్ట్ ఇన్‌ఫెక్షన్‌ను తగ్గిస్తాయి. చుండ్రు నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. మీరు తరచూ ఉపయోగించే ఏదైనా షాంపూలో కొద్దిగా టీ ట్రీ ఆయిల్‌ను కలిపి దాంతో జుట్టుకు బాగా మర్దనా చేయాలి. కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచిన తరువాత తలస్నానం చేయాలి. ఇలా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది. చుండ్రు పోతుంది.

**కలబంద గుజ్జు..**



కలబంద గుజ్జులో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. తలలో వచ్చే దురదను ఇది తగ్గిస్తుంది. చుండ్రు తగ్గేలా చేస్తుంది. కల బంద గుజ్జును నేరుగా జుట్టుకు రాయవచ్చు. 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి. వారంలో 2 సార్లు ఇలా చేస్తే చుండ్రును తగ్గించుకోవచ్చు. బేకింగ్ సోడా కూడా ఇందుకు బాగానే పనిచేస్తుంది. ఇందులో మైల్డ్ ఎక్స్‌ఫోలియెంట్ గుణాలు ఉంటాయి. ఇవి మృత చర్మ కణాలను తొలగిస్తాయి. అధికంగా ఉండే ఆయిల్‌ను తగ్గిస్తాయి. ఇందులో యాంటీ ఫంగల్ గుణాలు కూడా ఉంటాయి. జుట్టును ముందుగా తడి చేసుకోవాలి. తరువాత 1 టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను తీసుకుని దాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. బాగా మసాజ్ చేసిన తరువాత కొన్ని నిమిషాల పాటు అలాగే ఉంచాలి. అనంతరం నీళ్లతో కడిగేయాలి. కొద్ది రోజుల వరకు ఇలాగే చేయాలి. షాంపూ వాడకూడదు. దీంతో చుండ్రు పోతుంది. ఇలా పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే చుండ్రు సమస్య నుంచి బయట పడవచ్చు.

# ఫ్రోజెన్ చికెన్ తింటున్నారా?

***ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టగానే వేడి వేడి వంటకాలు ఇంటికి వచ్చేస్తున్నా య్. కమ్మని రుచి, బంపర్ ఆఫర్, భారీ డిస్కౌంట్ గురించే మాట్లాడుకుంటాం. కానీ, డెలివరీ చేసిన ఫుడ్ ఎలా ఉంది? ఎలా తయారైందో పట్టించుకోం. హైదరాబాద్‌తోపాటు పెద్ద పట్టణాల్లోకీ ఆన్‌లైన్ డెలివరీ విస్తరించింది. సాధారణంగానే రెస్టారెంట్స్‌కి వెళ్తే బిర్యానీ, నాన్‌వెజ్ ఆర్డర్ చేసేందుకే ఎక్కువ ఆసక్తి చూపిస్తారు.***

ఇక ఆన్‌లైన్ సర్వీసులు వచ్చాక నాన్‌వెజ్ ఐటమ్స్‌కి గిరాకీ పెరిగిందని ఫుడ్ డెలివరీ యాప్‌ల డాటా చెబుతూనే ఉంది. ఇలా ఎడాపెడా నాన్‌వెజ్ తింటున్న వాళ్లు చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ మొత్తంలో చికెన్ వండేందుకు ఫ్రోజెన్ చికెన్ ఉపయోగిస్తున్నారు తయారీదారులు. అత్యల్ప (సున్నా డిగ్రీల నుంచి మైనస్ పద్దెనిమి డిగ్రీల సెల్సియస్ మధ్య) ఉష్ణోగ్రతలో ఈ చికెన్‌ని నిల్వ చేస్తున్నారు. దీనివల్ల ఆహారం పాడుకాదని చాలామంది భావిస్తారు. కాబట్టి ఫ్రోజెన్ చికెన్‌లో ఏ విధమైన బ్యాక్టీరియా ఉండదని నమ్ముతున్నారు. కానీ, ఆ ఉష్ణోగ్రత దగ్గర కూడా సాల్మోనెల్లా బ్యాక్టీరియా మనగలదు. ఇది తీవ్రమైన అనారోగ్యాన్ని కలిగిస్తుంది. అంతేకాదు ఫ్రోజెన్ చికెన్ రుచిగా, తాజాగా అనిపించేందుకు సోడియం నైట్రేట్, సోడియం నైట్రైట్ లాంటి రసాయనాలను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రెండు రసాయనాలు జీర్ణకోశ క్యాన్సర్లను కలుగజేస్తాయి. నరాలు, కిడ్నీలను బలహీనపరుస్తాయి. ఆహారం జీర్ణమైన తర్వాత ఈ రెండు కెమికల్స్ శరీరంలోకి ప్రవేశిస్తే.. జీన్ టాక్సిక్‌లుగా పనిచేస్తాయి. కణాల్లోని జన్యు పదార్థాన్ని నష్టపరుస్తాయి. ఫ్రోజెన్ చికెన్‌ని గర్భధారణకు సిద్ధమవుతున్న వాళ్లు, గర్భిణులు ఎట్టిపరిస్థితుల్లోనూ తినకూడదని సూచిస్తున్నారు నిపుణులు. దీన్ని తినడం వల్ల పుట్టబోయే పిల్లల్లో జన్యు లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



# స్వీట్ పొటాటో గ్రిల్డ్ శాండ్‌విచ్ బైట్స్

**కావలసిన పదార్థాలు:** చిలగడదుంప: పెద్దవి రెండు , బ్రెడ్: ఆరు , కొత్తిమీర తరుగు: పావుకప్పు , ధనియాలు–జీలకర్ర పొడి: అరస్పూను , పచ్చిమిరపకాయలు: మూడు నిమ్మకాయ: సగం ముక్క , అల్లం: చిన్నముక్క , నెయ్యి: టీ స్పూను ,ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ముందుగా చిలగడదుంపలను శుభ్రంగా కడిగి మీడియం సైజు ముక్కల్లా కోసుకోవాలి. వాటిని గిన్నెలో వేసి దాన్ని కుక్కర్‌లో ఉంచి ఆవిరి మీద ఉడికించాలి. ఇప్పుడు చెక్కు తీసి మెత్తగా చిదమాలి. కొత్తిమీర పచ్చిమిరపకాయలను సన్నగా తరుక్కోవాలి. ఇప్పుడు చిలగడదుంపల్లో ఈ కొత్తిమీర, పచ్చిమిరప కాయల తరుగుతోపాటు ధనియాలు–జీలకర్ర పొడి, ఉప్పు వేసి కలపాలి. చివర్లో కొద్దిగా నిమ్మరసం పిండాలి. లేదంటే ఆమ్‌చూర్ పొడి (ఒక స్పూన్) కూడా వేసుకోవచ్చు. అల్లం ఫ్లేవర్ ఇష్టపడే వాళ్లు సన్నగా తరిగిన అల్లం ముక్కల్ని కూడా కలుపుకోవచ్చు. ఇప్పుడు బాగా కలిపిన చిలగడదుంప మిశ్రమాన్ని రెండు బ్రెడ్ స్లైసుల మధ్య మందపాటి పూతలాగా రాయాలి. గ్రిల్ అవకాశం ఉంటే అందులో దీన్ని కాల్చుకోవచ్చు. లేదంటే పెనం మీద కొద్దిగా నెయ్యి వేసి రెండు వైపులా కాల్చుకొని చిన్న చిన్న ముక్కలుగా కోసి సర్వ్ చేయాలి. ఈ బ్రెడ్ బైట్లు కొత్త రుచితో తినేందుకూ సులభంగా ఉంటాయి.



## నినాదం మార్కెట్

# 25 శాతం వరకూ సుంకాలు..

## డెడ్‌లైన్‌కు ముందు భారత్‌కు ట్రంప్ వార్నింగ్




అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. దీనిపై ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. సుంకాల విధింపుకు ఆగస్టు 1 వరకూ అమెరికా డెడ్‌లైన్ విధించిన విషయం తెలిసిందే. డెడ్‌లైన్‌కు ముందే యూఎస్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత్‌పై విధించే సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాయిదా గడువు ఆగస్టు 1 లోపు ఒప్పందం కుదరకుంటే గరిష్ఠంగా 25 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్కాట్లాండ్ పర్యటన ముగించుకొని తిరిగి వస్తూ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఖరారైందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. లేదని ట్రంప్ సమాధానమిచ్చారు. 'భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా ఖరారు కాలేదు. 20 నుంచి 25 శాతం సుంకాలు విధించే ఆలోచనలో ఉన్నాం. భారత్ మాకు మంచి మిత్ర దేశం. అయితే ఇతర దేశాలతో పోలిస్తే ఇండియా మాపై భారీగా సుంకాలు విధించింది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# మోటో నుంచి జీ86 పవర్.. ధర, ఫీచర్లు ఇవే!



ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ మోటోరొలా దేశీయ మార్కెట్‌లోకి మరో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మోటో జీ86 పవర్ 5జీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ప్రాసెసర్, 50 ఎంపీ ప్రధాన కెమెరా, 6,720 ఎంఏహెచ్ బ్యాటరీతో తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో మోటో వరుసగా విడుదల చేసిన ఫోన్ల మాదిరిగానే ఈ ఫోన్ డిజైన్ కూడా ఉండడం గమనార్హం. మోటో జీ86 5జీ ఫోన్‌లో 6.7 అంగుళాల సూపర్ హెచ్‌డీ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120Hz రిఫ్రెష్ రేటుతో వస్తుంది. 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెట్, గొరిల్లా గ్లాస్ 7i ప్రొటెక్షన్‌తో తీసుకొచ్చారు. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పనిచేస్తుంది. ఐపీ68+ ఐపీ69 రేటింగ్‌తో దీన్ని తీసుకొచ్చారు. కెమెరా విషయానికొస్తే.. ఫోన్ వెనకభాగంలో 50 ఎంపీ సోనీ LYT-600 ప్రధాన కెమెరా, 8 ఎంపీ అల్ట్రావైడ్ షూటర్‌ను ఇచ్చారు. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. ఇందులో 6,720 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇది 33W టర్బోపవర్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. మోటో జీ86 పవర్ 5జీ రెండు వేరియంట్లలో లభిస్తుంది. 8GB + 128GB వేరియంట్ ధర రూ.17,999గా నిర్ణయించారు. 8GB + 256GB వేరియంట్ ధర రూ.19,999కు లభిస్తుంది. కాస్మిక్ స్కై, గోల్డెన్ సిప్రెస్, స్పెల్‌బౌండ్ కలర్స్‌లో లభిస్తుంది. ఆగస్టు 6 నుంచి వీటి విక్రయాలు ప్రారంభమవుతాయని తెలిపింది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్‌కార్ట్ వేదికగా ఈ ఫోన్ కొనుగోలు చేయొచ్చు.

# ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలు



ప్రముఖ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది 20 వేలమంది ఫ్రెషర్లను నియమించుకుంటామని ప్రకటించింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 17 వేల మందిని నియమించుకున్నామని, మరో 20వేల మంది కాలేజీ గ్రాడ్యుయేట్లను ఈ ఏడాది నియమించుకుంటామని కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్ వెల్లడించారు. ఈ మేరకు ఓ ఆంగ్ల దిన పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐ, వేతనాల పెంపు వంటి అంశాలపైనా మాట్లాడారు. దాదాపు 12 వేల మంది ఉద్యోగులను తొలగిస్తామన్న టీసీఎస్ ప్రకటన వేళ ఇన్ఫీ నుంచి ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నైపుణ్య శిక్షణ వంటి అంశాల్లో ఇన్ఫోసిస్ వ్యూహాత్మకంగా ముందుకెళుతోందని సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు వివిధ స్థాయిల్లో ఉన్న 2.75 లక్షల మందికి ఉద్యోగులకు ఆయా విభాగాలలో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఏఐతో ఆటోమేషన్ సాధ్యమవుతుందని, అదే సమయంలో ఉన్నతస్థాయి నైపుణ్యం కలిగిన మానవవనరుల అవసరం కూడా ఉంటుందని తెలిపారు. ఇన్ఫోసిస్ దీర్ఘకాలిక అవసరాల దృష్ట్యా ఉద్యోగుల సంఖ్యను మున్ముందు మరింత పెంచుకుంటుందని చెప్పారు. ఏఐ ఆధారిత ఆటోమేషన్ వల్ల సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విషయంలో 5 నుంచి 15 శాతం మేర ఉత్పాదకత పెరుగుతోందని సలీల్ పేర్కొన్నారు. నిపుణుల పర్యవేక్షణలో చేపట్టిన ఆటోమేషన్ కారణంగా తమ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్ ఇన్ఫోసిస్ ఫినాకిల్ 20 శాతం అదనపు ఉత్పాదకత సాధించినట్టు పేర్కొన్నారు. కాబట్టి ఏఐకి నైపుణ్యం కలిగిన మానవ వనరులు తోడైతే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. వేతన పెంపు గురించిన ప్రశ్నకు.. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రక్రియ పూర్తయ్యిందని, తదుపరి పెంపు గురించి సరైన సమయంలో వెల్లడిస్తామని పేర్కొన్నారు.

# అందుబాటులోకి ఐటీఆర్ 3.. ఎవరు దాఖలు చేయాలి?

ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్, వ్యాపారం, అన్‌లిస్టెడ్ కంపెనీల్లో పెట్టుబడులు వంటి ఆదాయాలు ఉన్నవారు ఆన్‌లైన్‌లో రిటర్నులు దాఖలు చేసేందుకు వీలుగా ఐటీఆర్–3ని ఆదాయపు పన్ను విభాగం అందుబాటులోకి తెచ్చింది. ఈమేరకు బుధవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. ఆదాయపు పన్ను శాఖ ఇ–ఫైలింగ్ పోర్టల్‌లో దీని సాయంతో రిటర్నులు దాఖలు చేసేందుకు వీలవుతుందని తెలిపింది. ఇప్పటికే ఐటీఆర్ 1, 2, 4 అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. వ్యాపారం, వృత్తి ద్వారా ఆదాయం, ఏదైనా కంపెనీలో భాగస్వామిగా ఉండడం, విదేశీ ఆస్తుల నుంచి మూలధన లాభాలు పొందడం, అద్దె ద్వారా వచ్చే ఆదాయం, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ వంటి అన్‌లిస్టెడ్ షేర్లలో పెట్టుబడులు పెట్టిన వారు ఐటీఆర్– 3 దాఖలు చేయాల్సి ఉంటుంది. వేతనం, అద్దె, మూలధన లాభాలు, విదేశీ ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం రూ.50 లక్షలు దాటితే ఈ ఫారాన్ని వినియోగించాల్సి ఉంటుంది. సింపుల్‌గా చెప్పాలంటే ఐటీఆర్ 1, 2, 4 సెట్ కానివారు ఐటీఆర్–3ని ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నమాట. ఈసారి ఐటీఆర్ ఫైలింగ్‌కు సెప్టెంబర్ 15 వరకు ఆదాయపు పన్ను విభాగం గడువు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఫైలింగ్ ప్రక్రియ మొదలైంది. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వీలైనంత తొందరగా రిటర్నులు దాఖలు చేయండి. వెరిఫికేషన్‌కు కావాల్సినంత సమయం దొరుకుతుంది. ఏవైనా పొరపాట్లు ఉన్నా సరిచేయొచ్చు. జులై 29 నాటికి 2.10 కోట్ల రిటర్నులు దాఖలు కాగా.. 2.03 కోట్ల రిటర్నులు వెరిఫై అయినట్లు ఆదాయ పన్ను విభాగం తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 1.13 కోట్ల రిటర్నులను ప్రాసెస్ చేసినట్లు తెలిపింది.



# టీసీఎస్‌లో సీనియర్ సిబ్బంది నియామకాల నిలిపివేత!

అనుభజ్ఞుల నియామకాలు నిలిపివేయాలని, ప్రస్తుత సిబ్బందికి వార్షిక వేతన పెంపును వాయిదా వేయాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్ణయించిందని ఆంగ్లపత్రికలు పేర్కొన్నాయి. అంతర్జాతీయంగా తమ సంస్థలో పని చేస్తున్న మొత్తం 6 లక్షల మందికి పైగా ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12,000 మందికి పైగా తొలగించనున్నట్లు ఇటీవల సంస్థ ప్రకటించిన సంగతి విదితమే. దీనితో పాటు ఈ నిర్ణయాలు తీసుకుందని సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ), ఇతర అధునాతన సాంకేతికతలపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని.. క్లయింట్ల ప్రాజెక్టులకు అనుగుణంగా వారిని కేటాయిస్తున్నామని టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ఇటీవల తెలిపారు. హైదరాబాద్, పుణె, చెన్నె, కోల్‌కతా కార్యాలయాల్లో దీర్ఘకాలంగా ప్రాజెక్టుల్లో లేని ఉద్యోగులను సంస్థ తొలగిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అనుభవజ్ఞులను నియమించుకునే ప్రక్రియలనూ నిలిపివేసినట్లు సమాచారం.ఇతర కంపెనీలు కూడా ఇటువంటి విధానాలనే అనుకరించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2 రోజుల్లో రూ.28,149 కోట్లు తగ్గిన మార్కెట్ విలువ: దాదాపు 12,000 మంది ఉద్యోగులను తొలగిస్తామని ప్రకటించిన నేపథ్యంలో టీసీఎస్ షేరు రెండో రోజూ డీలాపడింది. మంగళవారం 0.73% తగ్గిన షేరు రూ.3056.55 వద్ద ముగిసింది. గత రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,148.72 కోట్లు తగ్గి రూ.11.05 లక్షల కోట్లకు చేరింది.






## రెండోరోజూ లాభాల్లో

# ముగిసిన సూచీలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండోరోజూ లాభాల్లో ముగిశాయి. ఎల్అండ్‌టీ మెరుగైన త్రైమాసిక ఫలితాలు వెలువరించడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. సూచీలను కూడా ఎల్అండ్‌టీ ముందుండి నడిపించింది. అదే సమయంలో వడ్డీ రేట్లపై నేడు అమెరికా ఫెడ్ నిర్ణయం వెలువడనుండడం, భారత్–అమెరికా ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం వంటి కారణాలతో సూచీలు ఓ మోస్తరు శ్రేణికే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కె ట్ల నుంచి మిశ్రమ సంకేతాలు కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ ఉదయం 81,594.52 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81, 337.95) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,187.06 – 81,618.96 మధ్య కదలాడింది. చివరికి 143 పాయింట్ల లాభంతో 81,481.86 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 33.95 పాయింట్ల లాభంతో 24,855.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ ప్రధానంగా లాభపడ్డా యి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటెర్నల్, బజాజ్ ఫిన్ సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,329 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఫ్లాట్‌గా దేశీయ మార్కెట్ సూచీలు

దేశీయ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి . అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. మన సూచీలు సానుకూలంగా కదలాడుతున్నాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 30 పాయింట్ల లాభంతో 81,368 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 12 పాయింట్లు ఎగబాకి 24,833 దగ్గర కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 17 పైసలు తగ్గి, 87.08గా ఉంది. ఏ షేర్లు ఎలా..? నిఫ్టీ సూచీలో లార్సెన్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. టాటా మోటార్స్, ఆసియన్ పెయింట్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెచ్‌యూఎల్, కోల్ ఇండియా స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. అమెరికా–చైనా మధ్య వాణిజ్యఒప్పందం కోసం జరుగుతోన్న చర్చలపై మదుపర్లు అప్రమత్తంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి.



# విద్యార్థుల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

## గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ కళాశాల తనిఖీ

### సౌకర్యాలు, సమస్యలు పరిశీలించిన మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై30,(నినాదం):** కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజానాన్ని పెంపొందించుకొనుటకు విద్యార్థులకు తగిన మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం విద్యార్థులకు అవసరం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ యూనిఫామ్స్ టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ పుస్తకాలను అందించారా లేదా అని ఆరా తీసారు, అలాగే హాస్టల్‌లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, అదేవిధంగా మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజు సమయానికి పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వసతి గృహంలో అందుతున్న విద్య బోధన పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్ధులు చదువుకున్నారు. ఇంటర్, 10వ తరగతిలో గత సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కళాశాల సిబ్బందిని ఆదేశించారు. సమస్యలు ఎమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ప్రశ్నించగా, పరిసర ప్రాంతాల్లో లైట్స్ లేవని, తద్వారా విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని తెలుపగా, లైట్లను తక్షణమే ఎర్పాటు చేయాలని , అలాగే, పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. విద్యార్థులకు మారుతున్న టెక్నాలజీని అవగాహన కల్పిస్తూ నైపుణ్య సామార్థ్యాన్ని పెంపొందించాలని సంబందిత భోదన సిబ్బందికి సూచించారు. తదనుగుణంగా కంప్యూటర్లను సమకూర్చుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం తరగతి గదులను అయన పరిశీలిస్తూ, 10వ, తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ గణిత శాస్త్రాన్ని భోదిస్తూ, విద్యార్థుల యొక్క పరిజానాన్ని పరిశీలించడానికి విద్యార్ధలతోనే బ్లాక్ బోర్డు పై లెక్కలు యొక్క సమాదానాలను చేయించారు. వారితో మాట్లాడుతూ అన్ని సబెక్టులలో పట్టు సాధింస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. తదుపరి వంటగదిని సందర్శించి నాణ్యతతో కూడిన పరిశుభ్రంగా ఆహార పదార్థలను తయారు చేయాలని వంట చేసి వాళ్ళకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. భోజనం రుచికరంగా ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ఆహార పదార్థలను విద్యార్థులు సక్రమంగా తినేవిధంగా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు

**ఫెర్టిలైజర్ షాపును పరిశీలించిన కలెక్టర్..**

అనంతరం కీసర లోని ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్ షాపును ఆయన పరిశీలిస్తూ, స్టాక్ రిజిష్టర్‌ను ప్రకారము ఎంత ఓకే కదా ఎరువులు, క్రిమిసహాకార మందులు కంపెనీల వారిగా ఎంత నిల్వ ఉన్నదని కలెక్టర్ పరిశీలించారు.అదే విధంగా ఎరువులు ఎక్కడ నుండి సరఫరా అవుతాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, షాపు సిబ్బందితో మాట్లాడుతూ యూరియానే రైతులు అధిక మొత్తంలో వినియోగిస్తున్నందున, ఇతర ఎరువుల పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన లేనందున దానికి అనుగుణంగా రైతులందరికి ఎరువులు, పురుగుమందులు వినియోగించడం పై రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే నకిలీ మందులు, ఎరువులు విక్రయించకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకటరెడ్డి, జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్, ప్రిన్సిపల్ టి. మహాలక్ష్మీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ, వ్యవసాయ శాఖ అధికారి మధవి, తదితరలు పాల్గొన్నారు.

## ఇందిరడైరీ/షిప్ ఫార్మింగ్ ప్రాజెక్టు ప్రారంభించాలి

### అబ్దుల్ వాహబ్



**కొడంగల్, జులై 30 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం తీసుకువచ్చిన ఇందిరడైరీ/షిప్ ఫార్మింగ్ ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ అన్నారు. ఈ ప్రాజెక్టు కి సంబంధించి జులై 04,2025న రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసినప్పటికీ,కొందరు నాయకులు తమకు అనుకూలమైన వ్యక్తులకే లబ్ధి చేరుకూర్చేందుకు, ప్రాజెక్టును బహిర్గతం చేయకుండా అధికారుల పై ఒత్తిడి తెస్తున్నారనీ ఇది సరికాదన్నారు.అర్హులైన మైనార్టీ ప్రజలకు అందించడంలో ఆలస్యం చేయరాదని ఆయన అన్నారు.

## సామాజిక హక్కులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి

### టీవీహెచ్‌ఎస్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్



**జవహర్ నగర్ జులై 30 (నినాదం):** దివ్యాంగులకు దక్కాల్సిన సామాజిక హక్కులు అమలయేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ రామసుబ్రహ్మణ్యం ను రాష్ట్ర దివ్యాంగుల సంఘం నాయకులు కలిసి విన్నవించారు. ఈ మేరకు బుధవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీ జూబ్లీహిల్స్ లో దివ్యాంగుల నాయకులు కలిసి సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు భవనాల్లో దివ్యాంగుల కోసం ప్రత్యేక ర్యాంపులను ఏర్పాటు చేయాలని తీవ్ర వైకల్యం గల సహాయకులకు రూ. 15,000 పింఛన్ ఇవ్వాలని అన్నారు. 80% వైకల్యం కలిగిన వారికే కేంద్ర పథకాల్లో బ్యాటరీ సైకిల్ పింఛన్ ఇవ్వడం అన్యాయమని 40% వైకల్యం ఉన్నా సంక్షేమ పథకాలకు అర్హులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు శివ కృష్ణ, రమేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**కొడంగల్, జులై 30 (నినాదం):** బొంరాస్ పేట్ మండలం లోని బొట్లవాని తండాలో కాంగ్రెస్ ను వీడి బిఆర్ ఎస్ లో చేరారు.కాంగ్రెస్ నుండి బిఆర్ ఎస్ లోకి వచ్చిన కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే దిశగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి,నాయకులు మధుసూధన్ యాదవ్, శేరినారాయణ రెడ్డి, గుండుగారి తిరుపతయ్య, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతి విశేష పూజలు



**అల్వాల్, జూలై 30 (నినాదం) :** కాలాజిగూడ డైరీ ఫామ్ రోడ్లో వెలిసిన శ్రీ మరకత లక్ష్మీ గణపతి ప్రపంచంలోనే అరుదైన అత్యంత విశిష్టమైన గరుడ పచ్చ ఎమ్రాల్డ్ తో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయంలో బుధవారం రోజున 32 ఔషధీకృత ద్రవ్యాలతో మోదకములు, తేనె, మల్లె ,తామర పుష్పాలతో లక్ష్మీ గణపతి మూల మంత్రం, శ్రీ మహాలక్ష్మి హెూమం, వంటి పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్నామని భక్తుల సహకారం ఎంతైనా అవసరం ఉన్నదని భూదాన యజ్ఞంలో పాల్గొనాలని మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్టు ద్వారా ప్రతిరోజు దేవాలయంలో కూడా మరియు చిలకలగూడ చౌరస్తాలో హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఆరం జ్యోతి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, జులై 30 (నినాదం):** ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా ప్రభుత్వ భూములు రక్షించి ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా భూములు కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలెక్టర్ కోరారు.మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి , సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలకుగురవుతున్నాయని, కబ్జాల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లుకు కేటాయించాలని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఆరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15 వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు ఉన్నాయి, ప్రభుత్వ భూములు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా యూపీహెచ్ సీ లు కట్టడానికి సిద్ధంగా ఉన్నారని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లకు కోసం భూములు కేటాయించాలని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని ఆ ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకొని మల్టీపర్పస్ కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా నిర్మించుకోవడానికి వీలవుతుందని అన్నారు.ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తెలిపారుఇటీవల జరిగిన దిశ మీటింగ్లో గతంలో జరిగిన దిశ మీటింగ్ లో పేర్కొన్న అంశాలను పరిగణలకు తీసుకొని వాజ్ పాయ్ నగర్ లో ఉన్న ఇంటర్మీడియట్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ లో ఉన్న పరిస్థితులను వివరించినప్పుడు అర్థం చేసుకొని సందర్శించి వెంటనే రెండున్నర కోట్ల నిధులను కేటాయించడం జరిగింది అలాగే అదనపు తరగతి గదులు నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు , మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి మెరుగైన వసతులకు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని మల్కాజ్గిరి లో అత్యధికంగా బ్రాహ్మణ కులస్తులు ఉండడంతో వారు కర్మకాండలు చేసుకోవాలనుకున్న పెళ్లిలు చేసుకోవాలనుకున్న, పేద బ్రాహ్మణులకు అవసరాలకు వాడుకునే విధంగా బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు. జీవో 58, 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న పేదలను గుర్తించి అవకతవకలు జరగకుండా పరిశీలించి జీవో 59 ద్వారా డబ్బులు చెల్లించిన వారికి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని కాపాడాలని గతంలో ఇచ్చిన దరఖాస్తులకు చర్యలు చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా స్పందన లభించడం జరిగింది అక్కడినుంచి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన తెలిపారు.కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య,మల్కాజ్గిరి మారేడుపల్లి మండలాలు భౌగోళిక సరిహద్దులు సూచించకపోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని , ఎ.డి. సర్వే చేయించాలనిఇటీవల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మంత్రివర్యులు డి. శ్రీధర్ బాబు గారిని కలిసి సబ్ రిజిస్టర్ ఆఫీస్, డిగ్రీ కాలేజ్ స్థలం కేటాయించాలని కోరగా కలెక్టర్ గారిని ఆదేశిస్తూ రాసిన లేఖలను అందజేయడం జరిగిందన్నారు. సర్వే నెంబర్ 844 హిల్ టాప్ కాలనీలో ప్రభుత్వ భవనమును అంగన్వాడీ సెంటర్ కు లేదా మహిళా భవన్ కేటాయించాలని సర్వేనెంబర్ 278 టెలికం కాలనీ వినోబా నగర్ లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అదేవిధంగా యాప్రాల్ సర్వేనెంబర్ 171 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ల నిర్మించాలనిసర్వేనెంబర్ 582 మరియు 583 ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ప్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని స్థలాన్ని పరిరక్షించి అక్కడ నూతన భవనాలకు అనుమతులు ఇవ్వకూడదని.మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని పేద మహిళలకు ఉపాధి కల్పన కొరకు కుట్టుమిషన్లు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి,డోలి రమేష్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్,యాదగిరి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రాజు, విజయ్ శేఖర్, జనార్ధన్, అరవింద్, అరుణ్, విజయ్, ఉష శ్రీ, సూర్యకుమారి, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరమణపుర్ అభివృద్ధికి.. నిధులు మంజూరు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై30,(నినాదం):** రామంతాపూర్ శ్రీరమణపురం హెచ్ పి గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి 98 లక్షల నిధులు మంజూరు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజక వర్గానికి భారీగా నిధులు వస్తున్నాయి. ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. రామంతాపూర్ శ్రీరామణపురం లోని ట్రమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పి రాగవేందర్, లుకాస్, సత్తి రెడ్డి, పోలిశెట్టి సుధాకర్,జి పాండు,బొల్లి రాజు,సాయిబాబా,పూస శ్రీనివాస్,పాఠక్, బి ఆనంద్ కుమార్, టి నవీన్ కుమార్, పి సుధాకర్, రాజేంద్ర ప్రసాద్, మహేష్, సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, ఎస్ సంతోష్ డేవిడ్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



**నాచారం, జులై 30 ( నినాదం) :** నాచారం డివిజన్‌లో 50 లక్షల రూపాయల వ్యయంతో సావర్కర్ నగర్‌లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. తొందరలోనే సావర్కర్ నగర్ లో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, సంతోష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ మరియు కాలనీ వాసులు రామ్ రెడ్డి, రమేష్ పోలీస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

### శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల జులై 30(నినాదం):** చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం (కేజీబివి)ని శాసనసభ్యులు కాలే యాదయ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వంట గదిని సందర్శించి అందులోని కూరగాయలను పరిశీలించారు. కూరగాయలు పాడవడంతో పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తదనంతరం స్టోర్ రూమ్ లో గల వంట సామాగ్రిని పరిశీలించచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనం అందించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన తో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

### బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**చేవెళ్ల జులై 30(నినాదం):** చేవెళ్ల మండల పరిధి ముడిమ్యాల్ గ్రామానికి చెందిన 50 మందికిపైగా కాంగ్రెస్ , బీజేపీ నాయకులు, కార్యకర్తలు సీనియర్ నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, నాయకులు గోనె కరుణాకర్‌రెడ్డి, శేరి రాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సబితారెడ్డి బీఆర్ఎస్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పై రోజురోజుకు ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు విరక్తి చెందారని, స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లొళ్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశిపాల్, బీఆర్ఎస్ నాయకులు షేక్ ఆరిఫ్ మియా, గోనె మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో ఊరడి రాములు, గౌడిచర్ల రమేష్, గోనె మోహన్ రెడ్డి, జుకంటి గోవర్ధన్, కుమ్మరి శ్రీకాంత్, కమ్మరి మహేష్ చారి, ఊరడి అంజయ్య, బేగరి సతీష్, జొన్నాడ రమేష్, ఊరడి చిన్న రాములు, ఊరడి మల్లేష్, ఊరడి విట్టల్, పులకంటి నర్సింహులు, ఊరడి మహేందర్, గౌడిచర్ల జైపాల్, పి.బద్రి, మాదాగని ప్రవీణ్ గౌడ్, యంజాల మహేందర్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్, జూలై 30 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన శ్రీధర్ ముదిరాజ్ వద్ద నుండి మోసపోయిన బాధితులకు న్యాయం చేయించాలని నేడు సిపిఐ నాయకులు జీడిమెట్ల గడ్డం మల్లేష్ కు బాధితులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని గత ప్రభుత్వ హాయంలో కొంతమంది ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల సంబంధాలను చూపి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని చెప్పి అమాయక ప్రజల వద్ద నుండి లక్షల రూపాయలను వసూలు చేయడం నేడు అది నకిలీగా తెలియడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ వ్యవహారం వెనకాల ఉన్న వారందరినీ పట్టుకొని చట్ట ప్రకారం మోసపోయిన బాధితులకు సహాయం చేయాలని, వారికి సాయం అందింతవరకు సిపిఐ మద్దతుగా ఉంటుందని అన్నారు. అనంతరం సిఐ గడ్డం మల్లేష్ మాట్లాడుతూ బాధితులకు చట్ట ప్రకారంగా న్యాయం జరిగేలా చూస్తానని, ఇంకెవరైనా బాధితులు ఉంటే నిర్భయంగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్ రావు, సిపిఐ నాయకులు మధు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

### కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



**అల్వాల్, జూలై 30 (నినాదం):** అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాల్లో పాటించాలని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తి రెడ్డి నగర్ లో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ డి ఈ లౌక్య వర్క్ ఇన్స్పెక్టర్ రజినీకాంత్ లతో కలిసి పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్, హేమా, కుమార్, రాములు గౌడ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు,ఉమేష్ సింగ్, కిషోర్ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఈవీ స్టేషన్ ప్రారంభం



**చేవెళ్ల, జులై 30( నినాదం):** ఎలక్ట్రిక్ వాహనదారులు ఇవి స్టేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారికిలో, చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణ రెడ్డి తనయుడు, డాక్టర్ వైభవ్ రెడ్డి, కొత్తకాపు రామకృష్ణ రెడ్డి కలిసి ఈవి ఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం,పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల పెరుగుతున్న ప్రజాదరణతో, ఛార్జింగ్ స్టేషన్ల మౌలిక సదుపాయాలు కూడా వేగంగా అభివృద్ధి చెందాలని, అన్నారు.రోజు రోజుకి కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల అవసరమని, ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవి)వాతావరణ మార్పు, ఆరోగ్యపరమైన ప్రయోజనాలను అందించేందుకు ఒక మంచి పరిష్కారంపొందవచ్చు అన్నారు. ఇవి పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాలను ఉపయోగించకుండా, ఈ వాహనాలు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని అన్నారు. ఈవి కార్ వాహనదారులు ఈవి స్టేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ బాస్కర్ రెడ్డి, కె మల్లా రెడ్డి చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అథెల్లి అనంత్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మాజీ అధ్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి , బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, న్యాయవాది కృష్ణ గౌడ్ న్యాయవాది చేగూరి ప్రవీణ్ ,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనరెడ్డి, బీజేపీ నాయకులు పాగా వెంకటేష్ అభిలాష్ అల్లాడ,విష్ణు, ఆనంద్ జయసింహ, శ్రీతం, శ్రీకాంత్ అఖిల్ కేసీఆర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియా సిటిజన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అల్వాల్, జూలై 30 (నినాదం):** అల్వాల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఉచిత శిబిరం ను మంచి స్పందన వచ్చినది కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సంపత్ రావు కు ఆస్కా ప్రెసిడెంట్ సౌంద రేశ్వర్. రాజసింహారెడ్డి ఉపాధ్యక్షులు ఐ ఆర్ సి ఎస్ మొబైల్ మెడికేర్ యూనిట్ గురించి, ఈ క్యాంపు తో ఉచిత మందులు ఆస్కా తరఫున 24 ఉచిత వైద్య శశిబిరంలు పూర్తి చేశారని అన్నారు. సాయి నగర్ కాలనీలో ఉచిత శిబిరంలో 60 మంది మన 60 మందికి బీపీ ర్యాండమ్ షుగర్ టెస్ట్ లు ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ మందులు ఇవ్వడం అయినది. ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, జూలై 30(నినాదం) :** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి యామ రవీందర్ తండ్రి నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నరసయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు. తెలంగాణ ఉద్యమకారుల పురం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి నాయకులు జెకె యువజన విభాగం కన్వీనర్ అన్నం ప్రవీణ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడేళ్ల కుమారస్వామి లు నరసయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి రవీందర్ ను ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ నరసయ్య మృతి అ కుటుంబానికి తీరని లోటు అని ఆ భగవంతుడి ఆశీస్సులు ఆ కుటుంబం పై ఉండాలని వారికి మనోధైర్యం కల్పించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి ఆరె రమేష్ రెడ్డి గురుకుంట్ల రాజీవ్ విష్ణు మహేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, జూలై 30 (నినాదం) :** జమ్మికుంట పట్టణం లోని స్వాతి గార్డెన్ లో పట్టణానికి చెందిన లైన్ ఇంస్పెక్టర్ వొజ్జ కొమురయ్య కుమారుడు వొజ్జ నిరంజన్ బావని లా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్.రమేష్ నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ. కార్యక్రమం లో టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇంచార్జ్ జేకే.రాపర్తి అఖిల్ పొన్నాల అనిల్.కొమ్ము అశోక్ డబ్బేట రాజు సిలివేరు విజయ్ నల్లగోని శ్రీనివాస్ అఖిల్ అగీత అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడి పేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**మల్యాల, జులై 30( నినాదం):** మండలం లోని గుడి పేట గ్రామంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి – శ్రీనివాస్ గౌడ్, దారం ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి, గొట్టె హన్మండ్లు, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి ,గడి అనిల్, సంజీవ్, కోరేపు వెంకటేష్ ,బాబు, కమలాకర్, సల్మాన్, మోహన్, అంజి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట**

**హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ప్రణవ్**

**వైద్య సదుపాయాలపై ఆరా**



**జమ్మికుంట, జులై 30 (నినాదం):**హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు.హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు.గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వస్త్ర ప్రపంచంలో ప్రభంజనం నీలకంఠ

**ఎన్ఎస్ మెన్స్ వరల్డ్ ప్రారంభించిన ప్రణవ్**

**35 సంవత్సరాలుగా కస్టమర్ల సేవలో నీలకంఠ క్లాత్ స్టోర్**



**జమ్మికుంట, జులై 30 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో సుమారు 35 సంవత్సరాలుగా వస్త్ర ప్రపంచంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ కస్టమర్ల కు నమ్మకమైన వస్త్రాలను అందిస్తూ నేడు ఎన్ఎస్ మెన్స్ వరల్డ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలో బస్టాండ్ సమీపంలో నీలకంఠ బట్టల దుకాణం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్ఎస్ మెన్స్ వరల్డ్ నూతన షాపును కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, నమ్మకానికి మారుపేరుగా గత 35 సంవత్సరాలుగా జమ్మికుంటలో బట్టల షాపు నిర్వహిస్తూ ఎంతో పేరు పొందిన నాగుల శ్రీనివాస్ కుమారులు యశ్వంత్, ప్రేమ్ సాయి ఆధ్వర్యంలో ఎన్ఎస్ మెన్స్ వరల్డ్ ఏర్పాటు చేయడం దానిని బుధవారం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. హనుమకొండ వరంగల్ లాంటి పట్టణాలలో లభించే బ్రాండెడ్ షర్ట్స్ పాంట్స్ జమ్మికుంటలో కస్టమర్లకు అతి తక్కువ ధరకు నాణ్యతతో కూడిన దుస్తులను అందించే లక్ష్యంగా వారు ఈ షాపు ఏర్పాటు చేయడం జరిగిందని గత 35 సంవత్సరాలుగా ఎలాంటి సేవలు అయితే అందించారు భవిష్యత్తులో కూడా నీలకంఠ పేరును నిలబెడుతూ నాణ్యమైన వస్త్రాలను కస్టమర్లకు అందించి మంచి పేరు తీసుకురావాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి నీలకంఠ వస్త్ర ప్రపంచం యజమాని నాగుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్తకు జీవిత ఖైదు

**తీర్పునిచ్చిన న్యాయమూర్తి నారాయణ**

**జగిత్యాల ప్రతినిధి, జులై30 (నినాదం):** మద్యానికి బానిసైన ఎర్ర చంద్రయ్య అతని భార్య గంగరాజు ను హతమార్చిన కేసులో బుధవారం ఫస్ట్ అడిషనల్, సెషన్స్ జడ్జి నారాయణ తీర్పునిస్తూ నిందితుడికి జీవిత ఖైదు తీర్పునిచ్చారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యెకిన్ పూర్ గ్రామానికి చెందిన ఎర్ర చంద్రయ్య మద్యానికి బానిసయ్యాడు. రోజు మద్యం సేవించి ఇంట్లో భార్యను, కొడుకును కొట్టేవాడు. 2022 అక్టోబర్ 29 న ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యం మత్తులో ఉన్న చంద్రయ్య గంగరాజు తో గొడవపడి ఆమెను చంపేసి ఒంటిపై ఉన్న బంగారాన్ని తీసుకొని శవాన్ని మూటలో కట్టి యెకిన్ పూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పి పడేశాడని పేర్కొన్నారు. మృతురాలు కొడుకు సుధీర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన కోరుట్ల పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడైన చంద్రయ్య ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి సుగాలి నారాయణ నిందితుడు ఎర్ర చంద్రయ్య పై నేరం నిరూపణ కావడంతో అతనికి జీవిత ఖైదుతోపాటు రెండు వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

**నేరం చేస్తే శిక్ష తప్పదు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

నేర చేసిన వారెవరు శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ వ్యూహం తో న్యాయ విచారణ చేపట్టగా పోలీసులు సాక్షులను ప్రవేశ పెట్టడంతో నిందితునికి శిక్ష పడిందన్నారు. నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పి. పి మల్లేశం, అప్పటి ఇన్స్ పెక్టర్ రాజశేఖర రాజు, ఎస్ ఐ శ్రీకాంత్ తోపాటు ఇతర అధికారులను, సిబ్బంది ని ఎస్పీ అభినందించారు.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**మైనార్టీలకు మేలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ**



**మెట్ పల్లి/కోరుట్ల జూలై 30 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ పేరుతో బీసీలను మోసం చేస్తుందని, దీనిని బీసీలందరూ గమనించి 10 శాతం ఇచ్చే రిజర్వేషన్ బీసీలకు కాదని మైనారిటీల కోసం బీసీలను పావుగా వాడుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు ప్రశ్నించారు. బుధవారం కోరుట్ల పట్టణం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆగస్టు రెండున జరిగే బిజెపి ఆధ్వర్యంలో బిసి నాయకులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బిసిలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికంగా ఉన్న బీసీలు ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ చేసిన సర్వేలో ఎలా తక్కువ అయ్యారని ప్రశ్నించారు. గతం లో 56 శాతం ఉండగా ఇప్పుడు 45 శాతం కు ఎలా తగ్గిపోయారని అన్నారు. బీసీలపై సవతి తల్లి ప్రేమ మాదిరి అబద్ధపు అసత్యపు ప్రచారాలతో 42 శాతం ఇస్తానని ఇప్పుడు అందులో 10 శాతం మైనారిటీ లను కలపడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎలా అవుతుందని మంది పడ్డారు. తెలంగాణ రాష్ట్ర కతీతంగా పార్టీల కతీతంగా వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులందరూ కులాల వ్యతిరేకించవలసిన సమయం ఆసన్నమైందని ఇలాంటి చౌకబారు ఆరోపణలు మానుకొని బీసీలను అమాయకులని మభ్యపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, ఇందూరి తిరుమల వాసు, తాజా మాజీ కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, పెండేమ్ గణేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలల చందూ భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కార్యక్రమం



**నేరేడుచర్ల జూలై 30(నినాదం) :** పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని ఎడవల్లి అశోక్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ లో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 59వ రోజు బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 12,13,04వ వార్డు వ వార్డు ల నందు డెంగ్యూ,మలేరియా పై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే నీ డ్రై డే గా పాటించవలసిందిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.12,13,04వ వార్డు నందు నల్లా కలెక్షన్ ఆన్ లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు మరియు ట్రేడ్ లైసెన్స్ ఆన్ లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.5 వ వార్డు బైపాస్ రోడ్ నందు వనమోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటించారు.మరియు నిరుపేద మహిళను గుర్తించి సంభావన సంఘాలు వీది వ్యాపారులు సిఐజి గ్రూపులో ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పిలు సర్వే నిర్వహించారు.కార్యక్రమంలో కార్యాలయ అధికారులు,వార్డు ధికారులు,కార్యాలయ సిబ్బంది,మెప్మా అధికారులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన సెంట్రల్ టీం



**హుజూర్ నగర్,జూలై 30 (నినాదం) :** గరిడేపల్లి సబ్ సెంటర్ ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారిని డాక్టర్ పర్వీన్ బుధవారం తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులను ,రిపోర్టులను పరిశీలించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. ఫీల్డ్ లో గృహ సందర్శనాలు చేసి ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధులైన బిపి ,షుగర్ మందులు వాడుతున్న వారిని కలిసి వారికి అందుతున్న సేవలను గురించి అడిగారు. టీ.బి మందులు వాడుతున్న వారిని కూడా కలిసి వారికి మందులు అందే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. నరేష్, డిపి.ఓ ఉమా ,ఎన్సీడీ కోఆర్డినేటర్ సాంబశివరావు హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ మాటలు జాగ్రత్త

**ప్రణవ్ ను విమర్శిస్తే సహించేది లేదు**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య**



**జమ్మికుంట, జూలై 30 (నినాదం) :**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి ఆర్ ఎస్ నేత పోలినేని సత్యనారాయణ రావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ప్రణవ్ బాబును విమర్శిస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదయ్య మాట్లాడుతూ, నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధి చేస్తున్న ప్రణవ్ బాబును విమర్శించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. అనుభవముగల రాజకీయ నాయకుడిగా పేరు ఉన్న పీఎస్ఆర్ కాంగ్రెస్ నాయకుడు ప్రణవ్ బాబు గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు చూస్తూ ఊరుకోరని మర్యాదగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్న మచ్చలేని నాయకుడు ప్రణవ్ బాబు అని అన్నారు. బేశరతుగా ప్రణవ్ బాబుకు క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ నేతల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గూడేపు సారంగపాణి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, టీపీసీసీ ప్రచార సభ్యులు సాయిని రవి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఫిషర్ మ్యాన్ కార్యదర్శి పింగిలి రాకేష్, జమ్మికుంట మాజీ వార్డ్ మెంబర్ చంద్రగిరి శ్రీనివాస్, జమ్మికుంట మండలం మహిళా అధ్యక్షురాలు తోట సప్న , మార్కెట్ డైరెక్టర్ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయోధ్య గౌడ్, పొనగంటి రవీందర్, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్ , కొండు బిక్షపతి, మహ్మద్ కలీం, పొన్నగంటి విష్ణువర్ధన్, ఉడుగుల మల్లయ్య, పాతకాల అనిల్,యట్ల అశోక్,, రోమల రాజకుమార్, మ్యాకమల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సూపర్‌వైజర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**ఇద్దరికీ గాయాలు**



**మంచిర్యాల ప్రతినిధి, జులై 30(నినాదం) :** సింగరేణి సూపర్వైజర్, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా శ్రీరాంపూర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కాంట్రాక్ట్ సివిల్ కార్మికులకు గాయాలయ్యాయి. శ్రీరాంపూర్ ఓసి లో సివిల్ కాంట్రాక్ట్ కార్మికులైన గుల్ల కుమార్, సెగ్యం స్వామి ఇద్దరు కార్మికులు బుధవారం పనిచేస్తున్న ప్రాంతంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. అక్కడున్న కాంట్రాక్టర్ గాయాలైన కార్మికులని మంచిర్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తము తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన కార్మికులను వారి కుటుంబ సభ్యులను దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి , మహేందర్ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు బ్రాంచ్ అధ్యక్షులు ప్రమాదంలో గాయపడిన కార్మికులను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాదానికి జరిగిన గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి పనిచేస్తున్న పర్మినెంట్ సూపర్ వైజర్ చెప్పడంతో ఇద్దరు వ్యక్తులు పనులు చేయడం వల్లనే ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై బయట నుండి వ్యక్తులను పనిలోపే పెట్టుకుంటే డబ్బులు ఇవ్వాలి కాబట్టి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులతో చేస్తే డబ్బులు ఇవ్వడం ఉండదని భావించారు. అందువల్ల కాంట్రాక్ట్ కార్మికులతో పనులు చేయించుకుంటూ వారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులందరికీ మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు కోలుకునేంతవరకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మి కులను ప్రైవేటు పనులకు ఉపయోగించిన సింగరేణి సూపర్వైజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్

**జగిత్యాల ప్రతినిధి, జులై30 (నినాదం) :** జగిత్యాల జిల్లాలో మరో అవినీతి ఇంజనీర్ ఏసీబీ వలకు చిక్కాడు. పంచాయతీరాజ్ శాఖలో విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న అనిల్ కుమార్ ను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కథనం ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన వెంకటేశం అనే కాంట్రాక్టర్ గతంలో తాను చేసిన వివిధ పనులకు చెందిన క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు అనిల్ కుమార్ డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. 23 లక్షల పైబడిన బిల్లులకు చెందిన క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు 18 వేలు డిమాండ్ చేసినట్లు, చివరకు పదివేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం 3 వేల రూపాయలు ఇచ్చిన బాధితుడు ఆ తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో బుధవారం మరో 7 వేల రూపాయలు అందిస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు.

## సరోగసి చట్టాలు.. నిబంధనలు కచ్చితంగా పాటించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ**





**కరీంనగర్ బ్యూరో (నినాదం):** సరోగసి చట్టాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. బుధవారం డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన వారి చాంబర్లో పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం జరినది. ఈ సమావేశంలో గర్భస్థ పిండ లింగ నిర్ధా రణ చట్టం(లింగ ఎంపిక నిషేధ చట్టం) 1994, నిబంధనలు 1996 కేంద్రాల పనితీరుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై చర్చించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ , సరోగసీ చట్టాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని నొక్కిచెప్పారు. అన్ని ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ కేంద్రాలను తనిఖీ చేయడానికి నేటి నుంచి ప్రత్యేక జిల్లా స్థాయి స్పెషల్ డ్రైవ్ ప్రారంభించ బడు తుందని తెలియజేశారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించిన కేంద్రాలపై కఠినమైన చర్యలు, జరిమానాలు విధించబడతాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో15 కేంద్రాలు రిజిస్టర్ అయ్యాయి అన్నారు. జనవరి 2025 నుండి ఇప్పటివరకు నిబంధనలు పాటించని 43 కేంద్రాలకి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.అంతకుముందు జిల్లా కేంద్ర ప్రధాన హాస్పిటల్లోని పిపి యూనిట్, డైస్ సెంటర్ని పిఓ ఎమ్హెచ్ఎన్ డాక్టర్ సన జవేరియాతో కలిసి సందర్శించి రికార్డులను పరిశీలించి అక్కడికి హాజరైన పేషంట్లతో లభిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన వేరియా, రేడియాలజిస్ట్, గైనకాలజిస్ట్, పిపి యూనిట్ స్టాఫ్, డైస్ స్టాఫ్, పిసి పిఎన్డిటి సలహా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం

**ఇరు వర్గాలపై కేసు నమోదు**

**సుల్తానాబాద్, జూలై 30(నినాదం):** ప్రజలకు రక్షణ కల్పిస్తూ, విధి నిర్వహణ పట్ల శాం తి భద్రతలను కాపాడుతున్న సుల్తానాబాద్ పోలీ సులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సు ల్తానాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన ఏరు కొండ సరోజన, భర్త తిరుపతి వారి కుమారుడు వి నోద్ అదే గ్రామానికి చెందిన మరో వర్గం ముంజా ల శ్యామల తన భర్త సతీష్ వారికి సంబంధించిన భూమి వివాదంలో ప్రజలు సంచరిస్తున్న ప్రదేశం లో మంగళవారం సాయంత్రం ఇరువర్గాలు గొడవ పడుతుండగా, అదే సమయంలో గ్రామంలో పెట్రో లింగ్ నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ ఇంచార్జ్ హెడ్ కాని స్టేబుల్ దుర్గా దాస్, కానిస్టేబుళ్లు మునీందర్, సదా నందం లు గొడవ జరుగుతున్న ప్రదేశానికి చేరు కుని,ఇరువర్గాలను సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ, వినకుండా అసభ్యకర పదజాలంతో ప్రజాశాంతి భద్రతలకు భంగం కలిగించడంలో స్థా నిక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ దుర్గా దా స్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వర్గాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసు విచారణలో భా గంగా నోటీసులు అందించేందుకు ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. ఇరు వర్గాలకు నోటీసులు అందించిన అనంతరం, సీఐ సుబ్బా రెడ్డి సమక్షంలో ఏఎస్సై కరుణాకర్, కానిస్టేబుల్ తో కలిసి వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తుండగా ఎరు కొండ సరోజన కుమారుడు వినోద్ ఆవేశానికి లో నై, సంబంధిత పీఎస్ లోనే పోలీసులతో దురు సుగా ప్రవర్తించి,అసభ్యకర పదజాలంతో మాట్లా డడంతో, ఏఎస్సై కరుణాకర్ వినోద్ ను సముదా యించే ప్రయత్నం చేయగా, వినోద్ ఏఎస్సై కరు ణాకర్ ను అసభ్యకర పదజాలంతో మాట్లాడు తూ, నెట్టివేసి విధులకు ఆటంకం కలిగించడంతో, సుల్తానాబాద్ ఏఎస్సై కరుణాకర్ ఇచ్చిన ఫిర్యా దు మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ వినోద్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఏఎంసీ పాలకవర్గానికి ఘన సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (కాటారం), జూలై 30(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మార్కెట్ కమిటీకి నూతనంగా ఏర్పాటైన పాలకవర్గాన్ని బోర్లగూడెం నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం కాటారం మండల కేంద్రంలోని ఏఎంసీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య డైరెక్టర్ జాటోత్ రాజారాం నాయక్‌లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోర్లగూడెం నాయకులు మాలోత్ నవరామ్ నాయక్, ఠాకూర్ రవీందర్, అందె భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టాలి



**నర్సంపేట, జులై 30(నినాదం):** మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని విజ్ డమ్ పాఠశాల లో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్" ఆధ్వర్యంలో "ఎఫ్.ఎం.ఎం. సోషల్ సర్వీస్ సొసైటీ" సహకారం తో "ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం, జులై-30" సందర్భంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుచు మానవ అక్రమ రవాణా చేయడం నేరమన్నారు. వ్యాపారంలో కొనే,అమ్మే వస్తువులు ఉన్నట్లుగానే మానవ అక్రమ రవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారు. ఈ అక్రమ రవాణాకు ఎక్కువగా మహిళలు, ఆడపిల్లలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ప్రవర్తన పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండి ఏ మాత్రం అనుమానం కలిగినా వెంటనే మహిళలు అయితే "పోలీస్ - 100", ఆడపిల్లలు అయితే "చైల్డ్ హెల్ప్ లైన్ - 1098" టోల్ ఫ్రీ నెంబర్ లకు సమాచారం అందించి రక్షణ పొందాలని ప్రభాకర్ తెలిపారు. అక్రమ రవాణా వల్ల నష్టాలు, జాగ్రత్త లకు సంబంధించిన "కరపత్రాలు, వాల్ పోస్టర్లు" ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, పాఠశాల డైరెక్టర్ జావీద్, అకడామిక్ అడ్వైసర్ నాజీయా, ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది రవీందర్ తదితరులు మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జులై 30(నినాదం):** నల్లబెల్లి మండల వాస్తవ్యులు, సీనియర్ న్యాయవాది నీలా శ్రీధర్ రావు మేనకోడలు అక్షిత-సాహిత్ కుమార్ ల వివాహం ధర్మారం లోని పీడీఆర్ ఫంక్షన్ హల్ లో బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకకు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాదవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే దొంతితో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, న్యాయవాది జగన్ మోహన్ రెడ్డి, నీల శ్రీనివాస్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ములుగుపల్లి విద్యార్థులు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. లాంగ్ జంప్ పోటీల్లో పి విక్కి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రన్నింగ్ పోటీలో వేముల రాజు తృతీయ బహుమతి సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి వెంకటేష్ శిక్షణలో పతకాలు సాధించారని ఆయన వివరించారు. ప్రపంచ జనాభా దినం సందర్భంగా జిల్లా స్థాయిలో రెండవ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన బొల్లి శివ గ్రీష్మకి నగదు ప్రైజ్ మనీ అందచేశారు. ములుగుపల్లి విద్యార్థుల ప్రతిభ సాధించడం పట్ల ఉపాధ్యాయ బృందం అనిల్ నాయక్, సకారం నాయక్, కామిడి సతీష్ రెడ్డి, ఎస్ చంద్రకళ, పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్, తో పాటు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై మహిళలకు అవగాహన కల్పించాలి



**మిర్యాలగూడ జూలై 30( నినాదం)** తల్లి పాల ప్రాధాన్యతను మహిళలకు, ప్రజలకు విస్తృతంగా వివరించేందుకు ఆగస్టు మొదటి వారంలో తల్లి పాలవారోత్సవాలు నిర్వహించనున్నామని నల్లగొండ జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి తెలిపారు. విలేఖరులతో మాట్లాడుతూ ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఈ నెల 30న మెమో జారీ చేశారనీ తెలిపారు. తల్లి పాలతో శిశు ఆరోగ్యంగా ఉంటారని, అదేవిధంగా తల్లి క్షేమంగా ఉంటుందని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వారం రోజులు చైతన్య పరుస్తు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. చైతన్యం లేని కారణంగా సామాజిక పరిస్థితుల వల్ల తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించలేక పోతున్నారని ఆమె తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు హాస్పిటల్స్ సహకారం తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఉన్నారు.

# పేదల ఏళ్లనాటి కల సాకారం



**నూతనకల్ జూలై 30(నినాదం):** రేషన్ కార్డులు పేదల ఆత్మగౌరవానికి చిహ్నమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తో కలిసి మండల కేంద్రం సాయిరాం ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రమాణికమన్నారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు వారి ఆకలిని తీర్చి, ఆర్థికాభివృద్ధికి దోహద పడుతోందని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఎస్సిఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఆర్డీవో వేణుమాధవ్, మండల్ స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి శ్రేణులు సిద్ధం కావాలి



**నల్లగొండ ప్రతినిధి జూలై 30 ( నినాదం )** స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ తెలుగు దేశం పార్టీ సిద్ధం కావాలని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్ ఆదేశించారు బుధవారం నల్లగొండ జిల్లా తెలుగుదేశం కార్యాలయంలో పార్లమెంట్ స్థాయి సమావేశం సూర్యాపేట నియోజకవర్గ మాజీ ఇంచార్జి నాతల రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయడం కోసం, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షున్నిగ సమర్ధవంతమైన, కార్యకర్తలతో సత్సంబంధాలు కలి అందరిని గుర్తించే నాయకున్నీ సమర్ధవంతంగా పార్టీని నడిపించే నాయకున్ని జాతీయపార్టీ అధ్యక్షులు నారాచంద్ర బాబు నాయుడు , రాష్ట్ర పార్టీ నాయకులూ అలోచించి తగిన వ్యక్తిని ఎవరిని నియమించిన వారి నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. బనకచర్ల మీద చేస్తున్న రాదంతం జల వివాదం కాదని, మరొకసారి తెలంగాణ వాదాన్ని అడ్డం పెట్టుకొని పొలిటికల్ డ్రామా చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో పెండింగ్ ఉన్న మండల కమిటీలు 10 రోజుల్లో పూర్తి చేసి రాష్ట్ర పార్టీకి పంపించాలని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలంగ ఉన్నస్థానాల్లో పోటీ చేసే విధంగా నాయకులూ కార్యకర్తలు సమాయత్తం కావాలన్నారు.

# యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**చిట్యాల మండలంలో ప్రభుత్వ ఆస్పత్రుల తనిఖీలు**



**భూపాలపల్లి, జూలై 30 (నినాదం):** యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జిల్లాలోని చిట్యాల మండలంలో విస్తృతంగా పర్యటించి సహకార సంఘ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల దుకాణాలు, పశువుల ఆసుపత్రి, వడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్యాల మండలంలో సహకార సంఘాలు ద్వారా రైతులకు ఎరువుల విక్రయాలు చేయడానికి అవకాశం లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. చిట్యాల మండలంలో యూరియా కొరత ఉందని మంగళవారం జరిగిన సమావేశంలో ఎందుకు చెప్పలేక పోయారని ఏఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కావాలంటే ఆర్గానిక్ ఎరువులు కొనాలని ఆంక్షలు పెడితే సహించొద్దని పోలీసు కేసులు నమోదు చేయాలని, ఇలాంటి చర్యలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.

**ఎరువుల దుకాణాలు తనిఖీ**

ఓడిసిఎంఎస్, ఆగ్రోస్, గ్రోమోర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారులు నిబంధనలు పాటించాలని అన్నారు. స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు చేసిన రైతులకు ఇస్తున్న రసీదులు పరిశీలించారు. ఎరువుల స్టాకు వివరాల బోర్డులు, ధరల పట్టికను పరిశీలించారు. ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుకు అవసరం మేర ఎంత ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు నిరంతరం ఎరువుల విత్తన దుకాణాలను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల ఎంత మేర పంటలకు వినియోగించాలో వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**చిట్యాల తహసీల్దార్ కార్యాలయం తనిఖీ**

అనంతరం ముత్యాల మండలం తహసీల్ కార్యాలయాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి దరఖాస్తుల ప్రగతిని సమీక్షించి, విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం రికార్డు గదిని పరిశీలించిన కలెక్టర్, భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన, వాటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేలం ద్వారా విక్రయించాలని తహసీల్దార్ ను ఆదేశించారు. అధికారులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు.

**పశువుల ఆసుపత్రి తనిఖీ**

జిల్లాలో పశుసంపద ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం చిట్యాల పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వాక్సిన్ నిల్వలు, తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పశువులకు అందించాల్సిన టీకాలు (వాక్సిన్లు) సమయానికి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు రైతుల ఆర్థికాభివృద్ధి కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. అలాగే, అవసరమైన మందులు, టీకాలు అందుబాటులో ఉండేలా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమాలలో సహకార అధికారి వాలియా నాయక్, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమార స్వామి, ఆర్డిఓ రవి, వ్యవసాయ శాఖ ఎడిఏ రమేష్, ఏవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, పీఏసీఎస్ ఛైర్మన్ క్రాంతి కుమార్, తహసీల్దార్ ఇమామ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కులాల మధ్య గొడవ సృష్టిస్తే సహించం

**ఛలో గాంధీభవన్‌ను విజయవంతం చేయాలే**

**ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గిరిజన జాతుల మధ్య గొడవలు సృష్టించి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రయత్నం చేస్తున్నారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ఆరోపించారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్రంలోని లంబాడీ, బంజారా సుగాలీలను ఎస్టీ జాబితా తొలగించాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఎవరు నమ్మవద్దు అన్నారు. కాగా ప్రతి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మించాలని, ప్రతి లంబాడి తండాలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూజారులకు జీతం ఇవ్వాలని, ప్రతి గిరిజన కుటుంబాన్ని సర్వే చేసి నిరుపేద ఇండ్లు లేని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గిరిజన విద్యార్థుల కోసం గిరిజన డిఎస్సిని ప్రకటించాలని, గిరిజనులు పోడు చేసుకుంటున్నా సాగు భూములకు పట్టాలు ఇవ్వడంతోపాటు పట్టాలు ఇచ్చిన భూముల్లో బోర్వెల్ కరెంటు సౌకర్యం కల్పించాలని, మైదాన ప్రాంత ఐటీడీఏలు ఏర్పాటు చేయాలని, తెలంగాణలో నియోజకవర్గ పునర్విభజనలో మైదాన ప్రాంత గిరిజనులకు 10 ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని, 10శాతం రిజర్వేషన్ ప్రకారం గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, 49వ జీవో పూర్తిగా రద్దు చేయాలనే డిమాండ్లతో పాటు గిరిజనుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 31న చలో గాంధీ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్. చిట్యాల మండల అధ్యక్షుడు అజ్మీర జోహార్ లాల్ నాయక్, పొరిక సమ్మయ్య నాయక్, ధర్మసోత్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**వరంగల్ బ్యూరో (నినాదం):** భూ భారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారు లను ఆదేశించారు. హనుమ కొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీ ల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలిం చారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయంపై రైతులకు అవగాహన



**ఎలుకతుర్తి జులై 30,(నినాదం న్యూస్):** మం డలంలోని జగన్నాధపురం గ్రామంలో వ్యవసా యశాఖ ఆధ్వర్యంలోరైతుల కు సేంద్రియ ఎరువులపై అవగాహన. సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తిరుపతి మాట్లాడుతూ సేంద్రియ ఎరువులను మాత్రమే వాడుకోవాలని అన్నారు. మన తాతలు ముత్తాతలు సేంద్రియ వ్యవసాయం చేసి మనకు చక్కటి సారవంతమైన భూమిని మరియు వాతావరణాన్ని కలుషితం కాకుండా మనకు అందజేశారని. మనం భవి ష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు వారి ఇంటి అవసరాల కొరకు సహజ సిద్ధ వ్యవ సాయం చేయాలని, అన్నారు. సహజ సిద్ధ వ్యవ సాయంలో భాగంగా వేప గింజల కషాయము, నీమాస్త్రము, వేస్ట్ డీకంపోజర్, జీవామృతం, ఘన జీవామృతం మొదలగు కషాయాల తయారీ విధానం గురించి వివరించారు. జిలుగుల గ్రామా నికి తంకలపల్లి ఐలయ్య గత ఆరు సంవత్సరాల నుంచి సహజ సిద్ధ వ్యవసాయం చేస్తున్నారు. ఆయన తన యొక్క సహజ సిద్ధ వ్యవసాయంలో అనుభవాలను రైతులకు వివరించడం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వి రఘు. బిసిఐ ఫెసి లిటేటర్స్ రావుల లత. మౌనిక. జగన్నాధపూర్ గ్రామ సహజ సిద్ధ వ్యవసాయం చేసే రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య.శారద**



**వరంగల్ బ్యూరో (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య. శారదా అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇందిరమ్మ లబ్దిదారుల కొనుగోలు చేయాలని, మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల వారీగా టీకాలు వేసేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ నెల 29 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు. గొర్రెల పెంపకదారులు ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు వేయించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహనా

**మిర్యాలగూడ జూలై 30 (నినాదం)** కె.ఎన్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ, వాణిజ్య శాఖ నిర్వహించిన బి.ఎఫ్.ఎస్.ఐ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పెట్టుబడి అవగాహన కార్యక్రమంలో భాగంగా హెచ్ డి ఎఫ్ సి మ్యూచువల్ ఫండ్, ఖమ్మం బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్ శ్రీ ఎం. హేమంత్నాగ్, సిస్టమాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్), మ్యూచువల్ ఫండ్స్ మరియు షేర్స్ ఇన్వెస్ట్ మెంట్ వంటి పెట్టుబడి అంశాలపై అవగాహన కల్పించారు.. విద్యార్థులు ఫైనాన్షియల్ సర్వీసెస్ పై అవగాహన కలిగి ఉండాలని మరియు ఫైనాన్షియల్ ఇన్స్ట్రుమెంట్స్ లో ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ లో ఫైనాన్షియల్ క్రమశిక్షణతో ఇన్వెస్ట్ చేయాలి అని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కళాశాల వాణిజ్య శాఖ విభాగాధిపతి ఎం. శివకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**హుజూర్ నగర్,జూలై 30,(నినాదం):** గరిడేపల్లి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని స్వీకరించారు. సభత్య నమోదు కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోదేశి దయాకర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎర్ర కృష్ణారెడ్డి, బొంత సైదిరెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు సందీప్ కుమార్, జిల్లా కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రాజశేఖర్, సాయిలు, వీరస్వామి, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్



**మంగపేట, జూలై 30 ( నినాదం ) :** మంగపేట మండల పంచాయతీ అధికారి ( ఎంపీఓ ) గా పొదిల్ల శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మంగపేట ఎంపీఓగా ఉన్న పొదిల్ల శ్రీనివాస్ ను డిప్యుటేషన్ పై జిల్లాలోని వెంకటాపూర్ ఎంపీఓగా గతంలో బదిలీ చేశారు. అప్పటి నుండి మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వారికి ఇంచార్జి ఎంపీఓ బాధ్యతలు అప్పగించారు. కాగా ఇటీవల పొదిల్ల శ్రీనివాస్ డిప్యుటేషన్ ను రద్దు చేస్తూ, మంగపేట మండల పంచాయతీ అధికారి ( ఎంపీఓ ) గా జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పొదిల్ల శ్రీనివాస్ మంగపేట మండల పంచాయతీ అధికారి ( ఎంపీఓ ) గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీఓగా బాధ్యతలు స్వీకరించిన పొదిల్ల శ్రీనివాస్ కు మంగపేట ఎంపీడీఓ భద్రు , మండలంలోని పంచాయతీ కార్యదర్శులు , ఎంపీడీఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# నిబంధనలు పాటించాలి




**కోదాడ,జూలై 30(నినాదం):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ వద్ద ఆటో డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని అన్నారు. ఆటోలకు సంబంధించిన కాగితాలు ఆటోలో ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# శ్రీనివాస క్రషర్ మిల్లును మూసివేయాలంటూ రాస్తారోకో



**హుజూర్ నగర్,జూలై 30 ( నినాదం ):** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీనివాస క్రషర్ మిల్లుతో గ్రామస్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో క్రషర్ మిల్లులో జరిగే భారీ బ్లాస్టింగ్, శబ్దాలు, దుర్వాసనతో ప్రజలు ఊపిరాడక తీవ్రంగా బాధపడుతున్నారు. శ్వాస కోస వ్యాధులతో వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం రాత్రి భారీ బ్లాస్టింగ్ కారణంగా గ్రామ సర్పంచి కీతా రామరావు తండ్రి తీవ్ర అస్వస్థతకు గురై హుటాహుటిన హుజూర్నగర్ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. వారి బ్లాస్టింగ్లతో ప్రజలు అర్ధరాత్రి భయంతో నిద్రలేచి బయటకు పరుగులు పెట్టిన పరిస్థితి నెలకొంది. కంకర మిల్లులో అనుమతులు లేకుండా నాసిరకం బూస్టర్లను వాడుతూ 100 ఫీట్ల లోతులో పెద్ద సైజు హెూలు వేయడం వల్ల పెద్ద పెద్ద శబ్దాలు, విష వాయువులు విడుదలై చుట్టుపక్కల పంట పొలాల్లో బోర్లు కూలిపోవడం, రైతులకు నష్టం వాటిల్లడం, పంట దిగుబడి తగ్గిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నయీ లక్షల్లో పెట్టుబడి పెట్టి కట్టిన ఇంటి నిర్మాణాలు పగలడం, మానవ మనుగడకే ప్రమాదంగా మారిందన్నారు. బుధవారం మండలం లోని కీతావారిగూడెంలో అఖిలపక్ష నాయకులు గ్రామస్తులు, రైతులు భారీగా రోడ్డు మీదకు వచ్చి నేషనల్ హైవే 167 పై రాస్తారోకో నిర్వహించారు, కొద్దిసేపు మిర్యాలగూడ-కోదాడ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అధికారులు, మైనింగ్ శాఖ ప్రజల ప్రాణాలను కాకుండా మామూలు వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కంకర మిల్లుల భారీ శబ్దాలతో విష వాయువులతో చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు అనారోగ్యానికి గురైన, మృతి చెందిన క్రషర్ యాజమాన్యం బాధ్యత వహించాలని, కంకర మిల్లు పరిసర ప్రాంతాల్లోని రైతులకు పంట దిగుబడి రాకపోయినా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు తెలిపారు. ప్రజలు తిరగబడక ముందే ఇక్కడ నుండి శ్రీనివాస క్రషర్ మిల్లును తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో బండ కవితకు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ సిపిఎం సిపిఐ ఎంఎల్ నాయకులు కీతా రామారావు, సుందరి వీరరాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు తుమ్మల సైదయ్య కీతా నాగరాజు తెలపాటి నరేష్ వంశీ ముత్తినేని సంజయ్ బాబు సుంకరి మోహన్రావు బక్కయ్య వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**



**గోదావరిఖని జులై 30 (నినాదం):** అంతర్గాం మండలం ముర్మూరు లో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు. బుధవారం రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్ రాజశేఖర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక , అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్సారెస్పీ కాల్వలు 17ఎల్, 27 ఎల్ క్రింద పాలకుర్తి ,అంతర్గం మండలం లో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈ ఈ ఎల్లంపల్లి స్వామి, తహసిల్దారులు రవీందర్, ఈశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్సీ దండే విఠల్**



**నినాదం, కాగజ్‌నగర్ :** అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జాయింట్ కలెక్టర్ డేవిడ్ కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల తో కలసి నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసరు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్‌స్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా జాప్యం చేసిందన్నారు నేడు ప్రజ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు వస్తాయన్నారు పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసం ప్రజా ప్రభుత్వం నిత్యం పాటు పడుతోందన్నారుఅన్నారు.మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలకు అద్దె బస్సులను ఇచ్చామన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు
# క్రీడల్లో రాణించాలి

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**గోదావరిఖని జులై 30 (నినాదం):** గౌతమి నగర్‌లోని కే.సి. పుల్లయ్య విద్యాలయ పాఠశాల ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని" ఆకాంక్షించారు. క్రీడలతో శారీరక ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని, క్రీడలు పోటీతత్వాన్ని పెంపొందించేలా చేస్తాయని పేర్కొన్నారు.పాఠశాల నిర్వహకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే, మంచి భవిష్యత్తు కోసం విద్యార్థులకు శ్రద్ధగా విద్యను అందించాలని, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వంతో సమస్యలను
# సులభంగా పరిష్కరించుకోవచ్చు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత**



**పెద్దపల్లి,జూలై30(నినాదం ప్రతినిధి):**మధ్యవర్తిత్వానికి సంతకాల సేకరణ ద్వారా ఎలాంటి కేసులనైనా సులభంగా పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ ఆవరణలో మధ్యవర్తిత్వం పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణితో కలిసి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ మధ్యవర్తిత్వంను ప్రజలకు చేరవేయాలని ఈ రోజు మనము సదస్సును ఏర్పాటు చేసామని తెలిపారు. అలాగే మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ముఖ్యంగా భార్య భర్తల గొడవలు పడి ఫామిలీ కోర్టు లలో కేసులు ఫైల్ చేయడం, కుటుంబ సమస్యలు, ఆస్తి తగాదాల కేసులను పరిష్కరిచ్చుకోవచ్చని తెలిపారు. భార్య భర్తకు ఫైనాన్సియల్ ఇండిపెండెన్స్ ఉండడం, ఇండివిజువల్ ఫైనాన్స్ స్టేటస్ ఉండడం, ఇగో సమస్యలు రావడం ముఖ్యంగా భార్య భర్తల గొడవలలో వాళ్ళ వాళ్ళ తల్లి తండ్రుల వాళ్ళ కూడా తగాదాలు పెరిగిపోవడం జరుగుతున్నాయని చెప్పారు. గతములో ఇంచార్జి జడ్జి గా హైదరాబాద్ లో పనిచేసినపుడు 32 జంటలకు ముస్చువెల్ కాన్సంట్ ద్వారా డివోర్స్ గ్రాంట్ చేయడం జరిగిందని తెలిపారు. విడాకులు తీసుకున్న భార్య భర్తలు మంచిగానే వుంటారు కానీ వారి పిల్లలు చెప్పలేని ఇబ్బందులు పడుతారని వారి మానసిక పరిస్థితి గురుంచి, వారి జీవితాలు ఎలా డెవలప్ అవుతారో ఎవరికీ తెలియదని చెప్పారు. మనము 10 కేసులు మధ్యవర్తిత్వం కు రెఫెర్ చేస్తే కనీసం ఒకటో, రెండో కేసులను సెటిల్ కావడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆస్తి పంపకాల కేసుల లో చిన్న చిన్న తగాదాలు ఎలా అంటే 5 గజాలు లేదా ఒక గజానికి కూడా కోర్టుకు రావడం జరుగుతుందని,ఇలాంటి కేసులను మీడియేషన్ ద్వారా కూడా సెటిల్ చేసుకోవచ్చని తెలిపారు. అలాంటి కేసులలో ఇరు వర్గాలని కూర్చోబెట్టి వారి న్యాయ వాదుల సమక్షంలో మీడియేషన్ ద్వారా కూడా సెటిల్ చేసినట్టయితే వారికీ సమయం కలిసి వస్తుందని, తద్వారా మానసిక ప్రశాంత కూడా కలుగుతుందని అన్నారు. అలాగే ప్రతి ఒక న్యాయవాది కూడా వాళ్ళ వాళ్ళ కేసులను మీడియేషన్ ద్వారా సెటిల్ చేసుకోవాలని సుంచించారు. అలాగే సదస్సుకు హాజరైన కక్షిదారులు కూడా తమ తమ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలి కోరారు. ఎక్కువ కేసులను మీడియేషన్ ద్వారా శాశ్వతముగా పరిష్కారము చేసుకోవాలని కోరారు. ఈ సదస్సుకు హాజరైన న్యాయ మూర్తులు మరియు న్యాయవాదులందరు కూడా మీడియేషన్ కు సపోర్ట్ చేస్తామని సంతకాలు చేసారు. సంతకము చేసిన ప్రతి న్యాయవాది కూడా ఒక కేసును మీడియేషన్ ద్వారా సెటిల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు లకిడి భాస్కర్, కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ప్రభుత్వ న్యాయవాది మోర కిషోర్, లోక్ అదాలత్ సభ్యులు శ్రీధర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీందర్, ఇతర న్యాయవాదులు, జిల్లా కోర్ట్ మరియు కోర్ట్ సిబ్బంది, కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే విద్యార్థిని మృతి

**జాతీయ రహదారిపై ధర్నా**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 30 (నినాదం):** జిల్లా కేంద్రంలోని మి మ్స్ కళాశాల విద్యార్థిని బిల్డింగ్ పై నుంచి పడి మృతి చెందడం కలక లం రేపింది. మంచిర్యాల మిమ్స్ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొత్తపల్లి సహస్ర(18) మంగళ వారం సాయంత్రం కళాశాల భవ నం నుంచి క్రింద పడింది. తీవ్ర గా యాలు కావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. దీంతో బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులు, విద్యార్థి సం ఘాలు ఐబి చౌరస్తాలో ధర్నా చేపట్టారు. విద్యార్థిని మృతికి కారణమైన మిమ్స్ కళాశాల యా జమాన్యంపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. అధికారిక అనుమతులు రాకముందే కళాశాల నిర్వహిస్తున్నట్టుగా గుర్తించామన్నారు. వెంటనే ఉన్నతాధికారులు కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జూలై30(నినాదం ప్రతినిధి) :** జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను ఆగస్టు 10వ తేది నుండి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షి యల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అందుబాటులో ఉన్న నిధులను వినియోగిం చుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓరవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్
# చైర్మన్‌ల బాధ్యతల స్వీకరణ



**మంథని జూలై30 (నినాదం) :** మంథని, కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. మంథని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గా కుడుదుల వెంకన్న ,వైస్ చైర్మన్ గా ముస్కుల ప్రశాంత్ రెడ్డి తో పాటు సభ్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా వైనాల రాజు, వైస్ చైర్మన్ గా మద్దెల రాజయ్య పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ నాయకులకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.మంథని,కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్ లకు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్ మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మంథని టౌన్ అధ్యక్షులు పెంటరీ రాజు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ అరెల్లి కిరణ్ గౌడ్, మాజీ ఎంపిటీసీ పెండ్లి ప్రభాకర్ రెడ్డి, మంథని మండల అధ్య క్షులు జంజర్ల శైలందర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు తేజ ,ఎక్లాస్ పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధారపు నితీష్, బండారి ప్రసాద్, అరెల్లి వరుణ్ గౌడ్ ,నాంపల్లి సతీష్ ,మోహన్ యాదవ్, నాగరాజ్ ,యూసఫ్ లల్లూ, సోషల్ మీడియా కో కోర్డినేటర్ పంచిక దేవేందర్ పాల్గొన్నారు.



## లింగాపూర్, అభివృద్ధి కోసం
# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి




**గోదావరిఖని జులై 30 (నినాదం):** బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పోచం బుధవారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కార్యాలయంలో కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం తగిన నిధులను కేటాయించే విధంగా కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు అయిన ఎన్టీపీసి మరియు సింగరేణి సంస్థలకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి ని కోరారు.ప్రభావిత గ్రామమైన లింగాపూర్ కు చెందిన ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ఎన్టీపీసి సంస్థ ద్వారా లింగాపూర్ నుండి గోదావరి పంప్ హౌస్ వరకు సుమారు 3 కిలోమీటర్ల సీసీ రోడ్డు మరియు దానికి ఇరువైపులా సైడ్ డ్రైన్స్ నిర్మించే విధంగా ఎన్టిపిసి సంస్థ కి ఆదేశాలు ఇవ్వాలని..అలాగే సింగరేణి సంస్థ ద్వారా లింగాపూర్ నుండి మేడిపల్లి ఒసిపి-4 వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు సింగరేణి సిఎండి హైదారాబాద్ కి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు..ఈ రహదారి ద్వారా సుమారు 17 గ్రామాల మత్స్యకా రులు గోదావరి గంగలో చేపల వేట కోసం ప్రయాణించేందుకు, అలాగే 17 గ్రామాల ప్రజలు పుణ్యస్నానాలు, మరియు కర్మకాం డలు నిర్వహించేందుకు ఇది ప్రధాన మార్గమని ఆమె వివరించారు..లింగాపూర్ గ్రామ అభివృద్ధికి ఎన్టీపీసి, సింగరేణి సంస్థల సహకారం అవసరమని, దీనికి మీరు సహకరించాలని మంత్రి గారిని రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఈ సందర్భంగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## మాజీ మండల అధ్యక్షుడిని పరామర్శించిన
# చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు



**చెన్నూరు జూలై 30 (నినాదం న్యూస్) :** చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు గజ్జల అంకా గౌడ్ అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొంది కిష్టంపేట గ్రామానికి వచ్చిన సందర్భంగా పరామర్శించిన చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 30(నినాదం):** సింగరేణి స్థలాల్లో నివాసం ఉన్నవారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య పేర్కొన్నారు. బుధవారం నస్పూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ సంతోష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొని ఉన్న వారికి జీవో నెంబర్ 76 ప్రకారం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పూజారి రామన్న కొట్టే కిషన్ రావు ,కొత్తపల్లి మహేష్ ఎలవేన సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు



**మంథని జూలై 30 (నినాదం) :** తన భార్య, కొడుకు కనిపించడం లేదని జన్నారం మండలం చింతలగూడెంకు చెం దిన కొమిరె భీమయ్య బుధవారం ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. ఎస్సై కథ నం ప్రకారం చింతలగూడెం కు చెందిన భూమయ్య తన భార్య కొమిరె రేణుక, కుమారుడు మహేందర్ లు 6 నెలల క్రితం కూలీ పని నిమిత్తం మండల కేంద్రం లోని ముత్తారంకు వచ్చి నివాసం ఉంటున్నారు. ముత్తారం గ్రామానికి చెందిన కల్వచర్ల సత్యనారాయణ స్క్రాప్ దుకాణంలో పని చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నెల 15న భూమయ్య పని మీద బయటకు వెళ్లి వచ్చి చూసే సరికి తన భార్య, కొడుకు కనిపించడం లేదని, మరుసటి రోజు నుంచి తాను పని చేసే స్క్రాప్ షాప్ యాజమాని కూడా కనిపించడం లేదని, తన భార్య, కొడుకును సత్యనారాయణ తీసుకొని వెళ్లి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ప్రతినిధి, జూలై 30(నినాదం) :** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్ తో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ ఏర్పాటు చేసే వారు సంబంధిత మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ / జాతీయ రహదారుల శాఖ అనుమతి పొంది రహదారులు, పైప్లైన్లు దెబ్బతినకుండా పనులు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను చెన్నూర్లోని గోశాలకు తరలించాలని, మంచిర్యాలలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉ ల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని, ఈ సంవత్సరం జిల్లాలో 47 లైసెన్సను రద్దు చేయడం జరిగిందని తెలిపారు. భవనాలలో సెల్లార్ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు - టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

# రేకుర్తి కంటి వైద్యుల సేవలు అభినందనీయం

**లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు**





**సుల్తానాబాద్, జూలై 30(నినాదం):** రేకుర్తి కంటి వైద్యుల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ అధ్యక్షులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం గర్రెపల్లి గ్రామం లో దాదాపు 230 పైచీలకు మందికి ఉచితంగా నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించిన విష యం విధితమే. శిబిరంలో భాగంగా 39 మందికి శాస్త్ర చికిత్స అవ సరమని వైద్యులు గుర్తించారు. రేకుర్తి కంటి ఆసు పత్రి సహకారంతో క్లబ్ అధ్యక్షుడు తిరుమలరావు కరీంనగర్ లో గల రేకుర్తి ఆసుపత్రికి వారిని ఉచి తంగా తరలించి చైర్మన్ కొండ వేమ్మూర్తి, వైస్ చై ర్మన్ చిదర సురేష్ సహకారంతోపూర్తి ఉచితంగా లయన్స్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో వైద్యులు నే త్ర శాస్త్ర చికిత్సలను నిర్వహించారు. శాస్త్ర చికిత్స లు చేయించు కున్న ప్రతి ఒక్కరికి ఉచిత భోజన సదుపాయాన్ని సైతం ఏర్పాటు చేశారు. అనంత రం అధ్యక్షుడు తిరుమల్ రావు మాట్లాడుతూ, ఐ హాస్పిటల్ చైర్మన్ కొండ వేమూర్తి, వైస్ చైర్మన్ చిదర సురేష్ ల సేవలను కొనియాడుతూ వారిని సత్క రించారు.ఆస్పత్రి వైద్యుల సేవలు ఎంతో అభినం దనీయమనిఅన్నారు. వైద్యులు హారిక, మైమూ న్, టెక్నీషియన్ చింతల ప్రభాకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధు లు 320 జి.జిఈటి మిట్టపల్లి ప్రవీణ్ కు మార్, పూర్వపు అధ్యక్షులు దీకొండ భూమేష్,ఉపాధ్య క్షులు పూసాల సాంబమూర్తి లతోపాటు తదిత రులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా బోధించాలి

**హనుమకొండ**

**కలెక్టర్ స్నేహ శబరీష్**

**పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



**వరంగల్ బ్యూరో (నినాదం):** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మరియపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలోని మూడు, ఐదో తరగతి విద్యార్థులను, ఉన్నత పాఠశాలలోని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను గణితానికి సంబంధించిన అంశాలను కలెక్టర్ అడగగా విద్యార్థులు సమాధానమిచ్చారు. విద్యార్థులతో పాఠ్యాంశం పఠనం చేయించారు. బోధన అంశానికి సంబంధించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు బోర్డుపై రాయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా పద్ధతిని కలెక్టర్ గమనించారు. పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగదిని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని వంట కార్మికులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు.

**- అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

ఐనవోలు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను చదువుతున్న చిన్నారుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న చిన్నారుల తల్లులు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎంతమంది చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని అంగన్వాడి టీచర్, స్థానికులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని, గ్రామానికి చెందిన ఐదేళ్ల లోపు చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగం కన్నా నిబద్ధత ముఖ్యం

**-నినాదం సీఈవో పూసాల మోహన్**





**కరీంనగర్ బ్యూరో (నినాదం):** వార్తల సేకరణలో పాత్రికేయులు నిబద్ధత కలిగి ఉండాలని నినాదం దినపత్రిక సీఈవో పూసాల మోహన్ అన్నారు. వార్తలను వేగంగా పాఠకులకు అందించాలన్న తత్వంతో సరైన సమాచారం లేని వార్తలను అందించడం కన్నా.., నిజాయితీగా నిజమైన వార్తలు అందించడం ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సమావేశ మందిరంలో నినాదం దినపత్రిక రివ్యూ జరిగింది. కరీంనగర్ జిల్లా బ్యూరో జంగిలి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ ఉత్తర తెలంగాణ సమావేశంలో పత్రిక సీఈవో పూసాల మోహన్ పాల్గొని మాట్లాడారు. పత్రికకు సంబంధించిన భవిష్యత్తు విధివిధానాలు, బ్యూరోలు, స్టాఫర్లు చేయాల్సిన కార్యాచరణ గురించి తెలియజేశారు. అలాగే ప్రస్తుతం పత్రికలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు వాటి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన మార్గదర్శకాలను వివరించారు. పత్రికను అగ్రశ్రేణిలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

**ఇన్వెస్టిగేషన్ స్టోరీలే పత్రికకు ప్రాణం...**

**స్టేట్ బ్యూరో శివప్రసాద్**

అందరికీ ఆసక్తి కలిగించే కథనాలతో పాటు మంచి ఇన్వెస్టిగేషన్ స్టోరీలే పత్రికకు ప్రాణమని స్టేట్ బ్యూరో దుస్స శివప్రసాద్ అన్నారు. కొన్నేళ్లుగా అలాంటి కథనాలే నినాదం పత్రికను అగ్రస్థాయిలో నిలిపాయని ఆయన అన్నారు. ప్రత్యేక కథనాల విషయంలో నినాదం జర్నలిస్టులందరూ ముందుండాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్థానికం నుంచి రాష్ట్రస్థాయి వరకు నెలకొన్న ప్రధాన సమస్యలనే అస్త్రాలుగా మలుచుకుని వార్తలను సేకరించాలని, నిత్యం ప్రజలకు హితమైన వార్తల ను అందించడం వల్ల వారికి దగ్గరై మేలుచేసిన వారిమవుతా మన్నారు. జర్నలిజం అనేది సామాజిక బాధ్యతగా భావించి సమస్యలపై పోరాటం చేయాల న్నారు. అనంతరం జిల్లా బ్యూరో సుధాకర్ మాట్లాడుతూ పాత్రికేయులకు సమాజంలో ఉన్నతమైన స్థానం ఉందని అది మన పనిపట్ల నిబద్ధత వల్లే వస్తుందన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేయవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో సల్ల నరేశ్, బూపాలపల్లి బ్యూరో డాకూనాయక్, ఆసిఫాబాద్ స్టాఫర్ మారయ్య, మంచిర్యాల స్టాఫర్ రాజ్‌కుమార్, జగిత్యాల స్టాఫర్ ప్రభాకర్, వివిధ జిల్లాల ఆర్సీ ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**-ఎమ్మెల్యే బాలు నాయక్**

**చింతపల్లి, జూలై 30 (నినాదం) :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆహార భద్రతా కార్డులను బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఆర్డీవో రమణా రెడ్డి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కింద ప్రజలకు ప్రభుత్వ పథకాలను అందజేయడమే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. మండలానికి 1666 నూతన రేషన్ కార్డులు మంజూరు అయినట్లు తెలిపారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 9 రోజులలోనే 9 వేల కోట్ల రూపాయల ను రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. కార్పోరేట్ స్థాయిలో వైద్యం చేయించడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని 5లక్షల రూపాయల నుండి 10 లక్షల ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో డియస్ ఓ వెంకటేశ్వర్లు, డి యం సతీష్,,యం ఆర్ ఓ రమకాంత్ శర్మ, ఎంపీడీఓ సుజాత, ఏఓ శ్రావణ కుమారి, డిటి అర్షద్, మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, డిసిసి అధ్యక్షులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ జడ్పీటీసీలు హరి నాయక్, జంగిటి నర్సింహా, వెంకట నర్సింహా రెడ్డి, వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాస భాస్కర్, నర్సిరెడ్డి, ఆర్ ఐ సుజాత, రామారావు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రేషన్ కార్డు ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

**కవిత హాస్పిటల్‌లో**

# అరుదైన ఆపరేషన్

**మహిళ కడుపులో నుంచి 10 కేజీల కణితి తొలగింపు**



**వైరా జూలై 30 (నినాదం) :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని కవిత హాస్పిటల్ లో బుధవారం డాక్టర్ కవిత ఓ మహిళ కడుపులో నుంచి 10 కేజీల కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపూడి గ్రామానికి చెందిన కొత్తపల్లి మరియమ్మ గత కొన్ని రోజులుగా కడుపులో నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. వైరాలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కవిత హాస్పిటల్ కి వచ్చి చూపించగా పరీక్షలు చేసిన డాక్టర్ కవిత మహిళ కడుపులో కణితి ఉందని గుర్తించారు. అనంతరం అరుదైన శాస్త్ర చికిత్స చేసి మహిళ కడుపు నుండి 10 కేజీల కణితి ని తొలగించారు.

# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి

**ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడి కేంద్రాలలో నమోదు అయ్యేలా చూడాలి**

**ప్రతి గర్భిణి, బాలింతలకు పౌష్టిక ఆహారం తప్పని సరి**

**పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, జూలై 30(నినాదం ప్రతినిధి):** జిల్లాలోని ప్రతి 5 ఏళ్ల లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సంక్షేమ శాఖ పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ. తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని 5 సం,రాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ, మామ్ ఎత్తు తక్కువ పిల్లలను గుర్తించాలని అన్నారు. ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీల నమోదు 100 శాతం ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే, సుల్తానాబాద్ , గర్రెపల్లి వంటి సెక్టార్ లలో 170 పైగా జరుగుతున్నాయని, లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు, బాలింతలు, 5 సం, రాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సి.డి.పి.ఓ పాల్గొన్నారు.

NINADAM CINEMA



**ఉస్తాద్, ఓజిలను**

# పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు-బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటిస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



టాలీవుడ్
స్టార్ నటులు
విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా
మరోసారి కలిసి నటించబోతున్నట్లు- తెలుస్తుంది.
ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం


# మరోమారు రష్మిక-విజయ్ కాంబో

తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది.

**విజయ్ దేవరకొండ..**

# కింగ్‌డమ్ నేడు విడుదల

విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.





# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రాలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎలాన్ చేస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741